Regd. No. H. NL. 18.

30th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం
విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 4-4-1980

B. A., B. Com
Direct Final
(One Sitting)
50 Seats only
Last date for admissions
30-4-80
Raju
Evening College
in the premises of
Raju Tutorials
Nellore.
Phone: 1843

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 14

జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 649

Rtn. డి. సి. హరిబాబు

లాడా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కుల జాబితాలు
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.

చెన్నారెడ్డి పరువు నిలిచింది- జనార్ధనరెడ్డి ప్రతిష్ఠ పెరిగింది!



సర్వారాయుడు కాదు-
ఎన్నికల రాయుడు

రాజ్యసభకు మొన్న జరిగిన ఎన్నికలు మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి పరువు నిలిపాయి; రెవిన్యూమంత్రి శ్రీ జనార్ధనరెడ్డి ప్రతిష్ఠను పెంచాయి అని చెప్పాలి!

అధికార అభ్యర్థులు ఐదుమందిలో ఏ ఒక్కరు ఓడిపోయివుండినా ప్రస్తుత పరిస్థితుల్లో చెన్నారెడ్డిగారి నాయకత్వాన్ని గూర్చి అసమ్మతీయులుగావిస్తున్న వ్యతిరేకాందోళన అర్ధరహితమైందికాదని రుజువై పించడంతో జనార్ధనరెడ్డి తన ప్రతిష్ఠను ఇనుమడింప జేసుకున్నారు; తనశక్తిని గుర్తింపజేసుకున్నారు.

వ్యక్తిగతంగా వీళ్ళ ఇద్దరికే కాదు, సమష్టిగా పార్టీకి కూడా ఇనుమడించింది. రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్ అజేయమైందని, ఇక్కడ మరొకపార్టీకి మనుగడలేదని స్పష్టమైంది.

కాని కాంగ్రెస్‌లోనే కేటాయింపు ప్రకారం ఓట్లువేయడం జరగలేదు. అందరూ

♦♦ రాజ్యసభ ఎన్నిక ♦♦

వుండేది; ఢిల్లీదృష్టిలో ఆయన చిన్నవాడై పోయివుండేవాడు;చెన్నారెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ శ్రమపడిరేయించిన సంతకాలకు విలువలేకుండా పోయివుండేది. చెన్నారెడ్డిగారు సాహసించలేక వదలుకున్న అరసస్థానపు బాధ్యతను తాను నెత్తిన వేసుకొని, అద్భుతమైన నైపుణ్యంతో అల్లూరు సర్వారాయుడు చౌదరి గార్ని మొదటి లెక్కింపులో మొదటివాడుగా గెలి విజాయితీగా ఓటుచేసివుంటే శ్రీ కేశవరావు రెండవలెక్కింపులో, శ్రీ స్వామినాయక్ దావుదప్పి కన్నులొట్టబోయినట్లు ఏడవ లెక్కింపులో ఎన్నికై వుండవలసినవారు కాదు. అందరూ ఢంకాబజాయించి మొదటి లెక్కింపులోనే విజయంపొందివుండవలసింది. అట్లనే స్వతంత్రుడైన శ్రీ సర్వారాయుడుచౌదరి మొదటివాడుగా రావలసిన వారుకాదు; జనతా అభ్యర్థి శ్రీ బాబుల్‌రెడ్డి ఓడిపోవలసినవారుకాదు. కొందరు దారి తప్పబట్టే, లోలోపల మోసం జరగబట్టే ఫలితాలు తారుమారయ్యాయి.


41 ఓట్లువస్తే ఎవరైనా మొదటి లెక్కింపులోనే ఎన్నికవుతారు. ఎందుకైనా మంచిదని అధికార కాంగ్రెస్ అభ్యర్థులు ఐదుమందికీ 45 ఓట్లవంతున కేటాయించబడ్డాయి. మిగిలిన 23, 24 ఓట్లు కాంగ్రెస్ బలపరచిన స్వతంత్రుడు శ్రీ సర్వారాయుడుచౌదరికి యివ్వబడ్డాయి. స్వతంత్రులు ఐదుమందీకాక, ప్రతిపక్షాల సమష్టి బలం 40. అంటే రెండుఓట్లు అదనంగా సంపాదించుకోగలిగితే శ్రీ బాబుల్‌రెడ్డి మొదటి లెక్కింపులోనే ఎన్నికై వుండాలి. కాని మొదటి లెక్కింపులో వివిధ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు చూడండి—

సర్వారాయుడుచౌదరి	42
కృష్ణమోహన్	42
రోడామిస్త్రీ	42
సయ్యద్ రహమ్మత్అలి	41
వి. పి. కేశవరావు	40
స్వామినాయక్	37
బాబుల్ రెడ్డి	38

ఈ ఓటింగు సరళి బట్టి కాంగ్రెస్‌లో కేటాయింపు ప్రకారంకాని, ప్రతిపక్షంలో పార్టీల ప్రకారంకాని ఓటింగు జరగలేదనేది స్పష్టమవుతుంది. కాంగ్రెస్‌సభ్యుల

—కొరవ 7 వ పేజీలో

సశాస్త్రీయ మరమ్మత్తు



వాహనాలకు డీసెల్‌పంపు, మనిషికి గుండె
ఇవి రెండూ చేసేది ఒకే పని
దానిని చెక్‌చేసి, రిపేర్‌చేసేదే
అత్యంత ఆధునికమైన
"ఎలక్ట్రానిక్ మైకో టెస్ట్‌బెంచ్"
దీనిని మా వర్క్‌షాపులో పొందు పరిచాం
మైకోవారిచే శిక్షణపొందిన నిపుణులచే
మీ డీసెల్ పంపులు, ఇన్జెక్టర్లు మైకోవారి జెన్యూన్
స్పేర్ పార్ట్స్‌తోనే మైకోవారు నిర్ణయించిన ధరలకే
సర్వీసు చేయబడును.

మీరాకవాకాంక్షించు

ఎం. జి. బ్రదర్స్

ఫోన్స్ : 306
1674

దర్గామిట్ట - నెల్లూరు.

డీలర్లు : మాసీ ఫెర్గుసన్ ట్రాక్టర్లు, టాటా డీసెల్ వెహికల్స్
ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిల్స్, అంకో బ్యాటరీలు.

ఢిల్లీలో రాష్ట్ర రాజకీయాలు

ఆంధ్రప్రదేశ్‌కుచెందిన 20 మంది పార్లమెంటుసభ్యులు గత 28 తేదీ ప్రధానమంత్రిని కలుసుకొని రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులనుగురించి వివరించారు. ఏదైనా లోటుపాట్లుంటే పార్టీ సమావేశంలో చర్చించుకోవచ్చునుగాని బాహాటంగా వీధినపడడం, పత్రికా ప్రకటనలద్వారా విమర్శించడంవల్లపార్టీకి తీరని హానికలుగుతున్నదని, అందువల్లప్రభుత్వకార్యక్రమం కుంటుపడిఅస్తవ్యస్తంగా తయారవుతుందని వివరించారువారుచెప్పిందిఆమెసావధానంగా విన్నది. అయితే సుముఖంగామాత్రం పెద్దగమాటలు చెప్పలేదనిపించింది. చూస్తామనిమాత్రం చెప్పింది. దీనినిబట్టి ప్రధానమంత్రి రాష్ట్రం నాయకత్వంలో మార్పు రావాలని భావిస్తున్నది, కాని వెంటనేకాదు అని అనిపించింది.

మాజీమంత్రి సుధాకరరావుమాత్రం స్థిరంగా ఇక్కడేవుంటూ ప్రతిరోజూ సెంట్రల్‌హాలులో ప్రత్యేకమన్నుతూ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా లాబీ తయారుచేస్తున్నారు. ఐదారుమంది ఎం. పి. లు మాత్రం ఆయన



విన్నది, చూస్తానన్నది
అంతే....!

దగ్గర తిరుగుతూ మాట్లాడుతూవుంటారు. ముఖ్యంగా అనంతపురం ఎం. పి. పుల్లయ్య, సుదర్శనరెడ్డి టోను, చదలవాడ వెంకటరావు, రామజిల్లా, అంజయ్య మాత్రం ప్రముఖంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ప్రచారంచేస్తున్నారు. 20 మందివరకు ముఖ్యమంత్రికి గట్టిమద్దతు యిస్తున్నారు. మిగతావారు తటస్థంగా వున్నారు. ముఖ్యమంత్రి పదవి మీద విజయభాస్కరరెడ్డి, అంజయ్య, రాజమల్లు జి. వి. సుధాకరరావుగార్లు పెద్దఎత్తున ఆశపెట్టుకునివున్నారు కొంతమంది ఈసారి ఆంధ్రకుచెందిన వారిని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రచారం చేస్తున్నారు.

సెంట్రల్‌హాలులో ఎప్పుడూ ఎక్కువమంది ఆంధ్ర ఎం. పి. లు బాతాఖానీ కొట్టుకుంటుంటారు. ఎం. పి. లలో ఒక విధమైన నిరుత్సాహం కనబడుతున్నది. కారణం ముఖ్యమంత్రి ఢిల్లీ వచ్చినపుడు ఒకరిద్దరినిమాత్రం పిలిపించుకొంటాడని, మిగతా వారితో మాట్లాడరని, ఎం. పి. లకు రాష్ట్రంలో తగిన గౌరవంలేదని వారు భావిస్తున్నారు. ★

దేశంలో ఈ దారుణ పరిస్థితి ఇదివరకెన్నడూ లేదు!

ఏమిటీ అత్యాచారాలు- ఎందుకీ అఘాయిత్యాలు?

దేశం ఏమైపోతున్నది?

ముప్పేట ముట్టడికి లోనై పతనమైపోతున్నది. మన మందరం - మనలో మనకు ఇతరత్రా ఎన్ని విభేదాలున్నా - కలిసికట్టుగా, ధైర్యంతో వర్తించలేకపోతే, అనేక అపాయాలకు గురియై, దేశం అనేది వుంటుందో వుండదో? ఇటువంటి విపరీతమైన దారుణ పరిస్థితిని ఇదివరకెన్నడూ మనం ఎదుర్కోలేదు.

కాని, ఇవన్నీ స్వయం కృతాపరాధాలని మనం గుర్తించి, ఆయా బాధ్యులకు తగిన చికిత్స చేయగలం, గట్టున పడగలం.

ముప్పేట ముట్టడిలో ఒకటి వాయువ్యాన. ఒకటి ఈశాన్యాన. ఒకటి గ్రామగ్రామాన. వీటి స్వరూప స్వభావాలను సరిగా అవగాహన చేసుకుని, ముక్తిమార్గాన్ని చూపగలవారే ముమ్ముందు మనకు దేశనాయకులై వర్ధిల్లగలరు.

వాయువ్యాన వచ్చిపడిన అవాంతరాన్ని గూర్చి మన ప్రియతమ బాద్‌షాహిన్ ఆరోగ్యాన్ని కోల్పోతూ మన వాండ్లకు సూక్ష్మాతి సూక్ష్మమైన అంశాలను తెలియచేసివుంటారు.

ఈశాన్యాన మన నిర్లక్ష్యభావం, అశ్రద్ధ దూరదృష్టి లేమి మనకొంపకు చిచ్చుపెడుతున్నవి. ఇప్పటికి మనలోమనం ఈవల కొట్టుకచస్తున్నామేగాని, అందరం కలిసి ఒక యోచనచేసి అగ్గిఆర్పుకుందామనే ఆరాటం లేదే? "ఏమయ్యా, అసలే మనమైకోపతాపాలతోవున్నారు అవలివారు. ఈరచ్చ రథన ఎందుకయ్యా" - అని ఒకరంటె, ఎవటివారంటారు: "నీకూలేదూ కడుపులో మంట? నీది మాట, మాది క్రియ" ఇదేనా ఈ సమయంలో మనం అవలంబించవలసినదైఖరి? ఈ తప్పును దిద్దుకొని, అందరంకలిసి ఆ ప్రాంతం మొదలుకొని

చుండి జగన్నాథం

అరుణాచలంవరకుగల ప్రజాకోటియొక్క కోటిసమస్యలను పరిశీలించి, విడమరచి అంతర్యాన్ని ఆ ప్రజలకు బోధపరచి, ఆ ప్రాంతాన్ని సస్య-పారిశ్రామిక శోభితంగా జేసి భరతమాతకు అందమైన అలంకారంగా ఆ ప్రాంతాన్ని భారతీయులందరం కలిసి-ఈ అందరిలో ఈశాన్య ప్రాంతీయులుకూడా వున్నారు - రూపొందించడం కర్తవ్యం. అతి మెళకువతోవుండి, ఈశాన్యాన్ని-మన సరిహద్దుకది రక్షణశ్రేణి-మనం సంపన్నంగా, పెట్టనికోటగా చేసుకోవలెను. త్రిపిట చరిత్ర పునరావృతం కాకుండా జాగ్రతపడవలెను (త్రిపిటం = టిబెట్).

వాయవ్యాన, ఈశాన్యానగల అపాయాలకంటె తక్కువైనదేమీకాదు గ్రామగ్రామాన మనమెదుర్కొనే సవాల్. నగరాల్లో, పట్టణాలలో, గ్రామాలలో నిరుపేదలకు నేటికీ దిక్కులేదని మనం రమారమి దినచర్యగా రుజువుచేస్తూ పోతున్నాము. జీవనం దుర్భరమై, అట్టడుగున వున్నవారు చైతన్యం తెచ్చుకుని తిరగబడుతున్నారు. రైతుకూలీసంఘాలు, గ్రామీణ పేదల సంఘాలు, నిరుద్యోగులపక్షంగా ఆందోళన చేసే సంఘాలు పేదలకు శరణ్యమైనవి. "ఈ ఆర్థిక-సామాజిక-రాజకీయ విధానాన్ని సంపూర్ణంగా మార్చివేస్తేగాని మీకు దిక్కులేదు" - అని చెబుతూవుంటే ఆ పేదలు వింటున్నారు; సంఘటితమవుతున్నారు. పలుకుబడిగలవారు, సర్కార్‌వారు దానినంతా గమనించి, ఆ సంఘటిత శక్తిని తమకు తోచినరీతిని ఎదుర్కొంటున్నారు. ఆరోపణలు, విచారణలు, పరిశీలనల నివేదికలు, మళ్ళీపోరాటాలు-పర్యవసానాలు, మళ్ళీ వాటిపై కత్తిగట్టి సాధింపడాలు- ఇదీవరస!

పైని ప్రస్తావించిన వైపరీత్యాలపై మేమిప్పుడు వ్యాఖ్యానించ దలచుకోలేదు.

ఒక్క ప్రశ్నే అడగదలచుకున్నాం. దానికి సరియైన సమాధానంవస్తే వైపరీత్యాలన్నీ మాసిపోగలవు. లేదా మనకు మాతృసిమచ్చ తప్పదు.

గాంధీ నడిపించిన దేశమేనా ఇది?

గాంధీమహాత్ముడు ఏమన్నాడు? మనిషికొకమాట, గొడ్డుకొకదెబ్బ అన్నట్లు (గొడ్డునుకూడా కొడితే ఇప్పుడెవరూ ఒప్పుకోరు) ఆ మహానుభావుడు మొట్టమొదట్లోనే, స్వరాజ్యసంగ్రామం సాగుతూవుండిన రోజుల్లోనే, గాంధియుగారంభంలోనే, ఒక్కమాట చెప్పినాడు: "అట్టడుగున వున్నవారు పైకి రావడమే మన అభ్యుదయానికి చిహ్నం." కొందరేకాదు, అందరు- అందులో ముఖ్యంగా అట్టడుగున్నవారు- సుఖంగా, సమంగా జీవించడమే న్యాయమైన, ధర్మమైన మార్గమనీ, అదే ప్రపంచానికి శాశ్వతమైన, ప్రయోజనకరమైన, ధర్మసమ్మతమైన, దైవానికి అత్యంత ప్రియమైన మార్గమనీ ఆయన మనకు బోధించింది నిజమా, అబద్ధమా?

మనం గాంధీపేరును తీయని సందర్భం వుండదు- మన స్వప్రయోజనాల కోసం, కాని, సంఘంకోసం, పేదరికాన్ని నిర్మూలించడంకోసం, పేదలకు ఆశ్రయమిచ్చినవారు వర్ధిల్లగల అవకాశంకోసం గాంధీపేరు మనకు పనికిరావడంలేదు.

కాగా, దేశంనిండా పలుకుబడిగలవారి అఘాయిత్యాలకుగురియై పేదలు నానా అవస్థలు పాలౌతున్నారనే-ఏకంగా హత్యాకాండలే, గుడిసెలు గుడిసెలేకాల్చి వాటితో సహా వాటిలోని జనాన్ని సజీవదహనం జరుగుతున్నదనే వార్తలు! వార్తలన్నీ యించుమించుగా ధృవపడినవి.

ఇంతకంటె తలవంపులు మనకేమి కావలెను? దేశంలోవుండే సర్కార్లకు, పార్టీలకు, గాంధేయసంస్థలకు, ప్రజాహితబృందాలకు ఈ విషయం పట్టదా? వీరంతా సరిగానంచరిస్తే పేదలమధ్య ఇంతకల్లోలం ఎందుకు వస్తుంది?

—కొరవ 10వ పేజీలో

పర్మిట్ బస్సుల విచ్చలవిడివిహారంతో ఆర్. టి. సి. కి నష్టం!

దిస్ట్రిక్టు కారిమెట్ పర్మిట్లపేరిటజిల్లాలో తిరుగుతున్న బస్సులు, ఆర్. టి. సి. బస్సులను నిలువునా ముంచేస్తున్నాయి, దోచేస్తున్నాయి.

ఈపర్మిట్లబస్సులవల్లి జీకోఆగడం కాదీ, వర్తియాణీకులను ఎక్కించడంకాని చేయకూడదని ఒకనిబంధన వున్నదట. అవి తిరిగేరూట్లలోనిఆర్ టి.సి., ప్రైవేట్ బస్సులకు ఎటువంటి ఆటంకం కలిగించకూడదని కూడా స్పష్టంగా నిర్దేశించారట. ఆ నియమాలను, నిబంధనలను తుంగలోతొక్కి, పర్మిట్ల బస్సుకులమానులు మామూలు బస్సులమాదిరే నడుపుతున్నారట.

కందుకూరు, కొండపి రూట్లలో వీరి అరాచకం మరీ విచ్చలవిడిగా వుందని అంటారు. బస్టాండులో ఆర్. టి. సి. బస్సుల ప్రక్కన తమ బస్సులు నిలిపి ప్రయాణీకులను బలవంతంగా తమ బండ్లలో ఎక్కించుకొంటున్నారట; అరుపులు కేకలువేసి ఆర్. టి. సి. బస్సులలో ఎవ్వరూ ఎక్కనీయకుండా చేస్తున్నారట. ప్రతిస్టేజిలో బస్సులుఆపి ప్రయాణీకులను ఎక్కించుకొని పోతున్నారట.

ఈ విచ్చలవిడివల్ల ఒంగోలు ఆర్. టి. సి. డిపోకు రోజుకు 20 వేల రూపాయల నష్టం వస్తున్నదట.

ఇప్పుడు ఒంగోలులో మొత్తం 12 కాంట్రాక్టు పర్మిట్ బస్సులున్నాయట; ఇంకొక 20 బస్సులకు త్వరలో పర్మిట్ ఇస్తారట.

అధికారులు ఈ కొత్తపర్మిట్లను నిలిపివేయాలని ఆర్. టి. సి. ఉద్యోగులు ఇటీవల విజ్ఞప్తిచేశారు. ఇప్పుడు వున్న బస్సులుకూడా సక్రమంగా నడిచేటట్లు చర్య తీసుకోవాలనికూడా వారు కలెక్టరును కోరారు.

జీరాలు తీసుకోవడంలోతప్ప శ్రద్ధ చూపని ఆర్. టి. సి. ఉద్యోగులు తమ బస్సులనుగురించి ఇంత శ్రద్ధచూపడం వినటానికంతోషం ఇందులో ఇంకొక వింత ఏమిటంటే, ఈవిషయంలో అన్ని యూనియన్లు ఒకటైనాయట. — పాండవులు ఐదుగురు, కౌరవులు నూరుగురైనా, శత్రువువస్తే నూటైదుగురవుతామన్నమాటను

ఒంగోలు

ఆర్. టి. సి. సిబ్బంది నిజంచేస్తున్నది. సంతోషం.

అదట్లా వుంచుదిగాపి. ఈ పర్మిట్ల బస్సులు ఇట్లా విచ్చలవిడిగా వ్యవహరించడం ఆర్. టి. సి మనుగడకే ముప్పు అవుతుంది. అధికారులు తగిన శ్రద్ధ వహించాలి.

టైగర్ మృతి- పోలీసులకు శాంతి!

ప్రజలలో, పోలీసులలో 'టైగర్'గా పేరొందిన స్టూవర్టుపురం చోర శిఖామణి నాగేశ్వరరావు మరణంతో పోలీసులకు పక్కలో బల్లెం తప్పిపోయి నట్లయింది. పోలీసులతో జరిగిన ఘర్షణలో నాగేశ్వరరావు చనిపోయాడని అధికారులు ప్రకటిస్తున్నా అతన్ని పోలీసులే కాల్చి చంపి వుండవచ్చునని ప్రజలు అనుమానిస్తున్నారు.

నాగేశ్వరరావుకు సింహాచలం నగరం దోపిడితో సహా పెక్కు దొంగతనాలతో

—కొరవ 10వ పేజీలో

USHA SEWING MACHINES

We are happy to announce that we have Come state first (Shop wise) in the sale of USHA Sewing Machines for the year 1979-80

Nellore Fan House

Authorised Dealers

USHA Sewing Mechines and Fans

TRUNK ROAD - NELLORE

Phone : 964

ఫోన్ : 1601

మీనార్ ★ ★ ★

సీలింగ్ ఫ్యాన్లు, డబుల్ బాల్ బేరింగులతో

5 సంవత్సరముల గ్యారంటీతో

మా వద్ద రెడీగా లభించును. మీరు లభించు ఫ్యాన్లన్నింటిలో తక్కువ ధర, ఎక్కువ మన్నిక.




జ్యోతి

ఇంజనీరింగ్ ట్రేడర్స్

15/110, బృందావనం - నెల్లూరు

—డీలర్లు—

HTP వైండింగ్ వైర్లు, మీనార్ ఫ్యాన్లు, ECE బల్బులు, ట్యూబ్‌లైట్లు



శ్రీ రంగనాధ పరబ్రహ్మణేనమః

శ్రీమతే రామానుజాయనమః

నెల్లూరుటౌన్ రంగనాయకులపేటలో వేంచేసియుండు

శ్రీ రంగనాయకులస్వామివారి పుష్పపల్లకి మహోత్సవ

ఆహ్వానము

తే 20-4-1980 ది ఆదివారము

1. ఉ॥ గం. 4 మొదలు గం. 6 వరకు శ్రీ ఉభయవర్లు (భగవద్రామానుజుల) వారికి శ్వేతఛత్ర విశేషములతో పీట ఉత్సవము. ఉభయకర్తలు: శ్రీ మాగుంట జానకిరామరెడ్డి, శ్రీ గోపాలరెడ్డి, శ్రీ సత్యనారాయణరెడ్డిగార్లు.

2. ఉ॥ గం. 8 మొదలు మ॥ గం. 12 వరకు శ్రీ రంగనాథస్వామి ఉభయవర్లకు అష్టోతర శత (108) కలశాభిషేకము, ఉభయకర్త శ్రీ కొంచేటి పార్థసారధిగారు.

3. రాత్రి గం. 10-30 లకు భక్తవత్సల్యాలా, కీర్తిశేషులు శ్రీ మాగుంట రాఘవరెడ్డిగారి కుమారులు, శ్రీ సుబ్బరామరెడ్డి, సుధాకరరెడ్డి, శ్రీనివాసులరెడ్డిగార్ల కైంకర్యములతో, శ్రీ రంగనాధస్వామి వారికి పుష్పపల్లకి ఉత్సవారంభమై, ట్రంకురోడ్డుమీదుగా రాజవీధి శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానము వరకు, నేత్రానందముగా, మిక్కిలి వైభవోపేతముగా జరిపించబడును. కాన ప్రియ భక్తాగ్రేసరులెల్లరు విచ్చేసి ఆనందింప కోరుచున్నాము.

ఇట్లు కె. వెంకటరావు B.A. B.L.

కార్యనిర్వాహణాధికారి

అస్సాం ఆందోళన

దాదాపు ఏడు నెలలుగా అస్సాం రాష్ట్రం అతలాకుతలంగా ఉంది; అరాచకం స్వైరవిహారంచేస్తూంది. అనునిత్యం సమ్మెలు, ఆందోళనలు, బంద్‌లతో అక్కడి పౌరజీవితం అల్లకల్లోలమై పోయివుంది. ఈ సమస్యకు పరిష్కారం ఏమిటో, ఎప్పటో ఎవరికీ అంతుచిక్కడంలేదు; ఇంకెంత కాలం అస్సామీయులు ఈ త్రిశంకు స్వర్గంలో బాధలకు గురికావాలో అర్థం కావడంలేదు.

నిజానికి అస్సాం సమస్య చాలా సున్నితమైందీ, జటిలమైందిన్నూ. ఎన్నోఏళ్ళక్రితం ఇతర ప్రాంతాల నుంచి పొట్ట చేతపట్టుకుని అస్సాం రాష్ట్రానికి తరలివచ్చి స్థిరపడిపోయిన 'విదేశీయుల' వల్ల తమ ఆర్థిక రాజకీయవ్యవస్థ ఛిన్నాభిన్నమైపోతూందని; ఆ విదేశీయులనందర్నీ వెంటనే రాష్ట్రం నుంచి బహిష్కరించాలని అస్సాం విద్యార్థులు ప్రారంభించిన ఉద్యమం క్రమక్రమంగా రాజకీయ రంగుల్ని పులుముకొని రాష్ట్రాన్నే సంక్షోభంపాల్జేయడమేగాక, ఇరుగుపొరుగు రాష్ట్రాలలో కూడా చిక్కుల చీకాకులు రేకెత్తించింది. ఈ ఉద్యమానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యాందోళన ప్రారంభమైంది. అస్సాంలోని బెంగాలీయులమీద ఆందోళనకారులు అత్యాచారాలు చేస్తున్నారనే కారణంతో, అస్సాంను దిగ్బంధంచేయడానికి వారు పూనుకున్నారు. ఈ ఆందోళనకు పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ ఐ, దానికి సంబంధించిన ఛాత్రపరిషత్ ఆధ్వర్యం వహించడంతో, దీని వెనుక కేంద్ర ప్రభుత్వఅదృశ్యహస్తంవుందనే సందేహాలకు తావుఏర్పడింది. కానీ జాతీయ సమైక్యతకే ముప్పు వాటిల్లజేసే ఈ ప్రత్యాందోళనను బాధ్యతాయుతమైన ఏ పౌరుడూ సహించలేడు, సమర్థించలేడు. కడకు కేంద్రనాయకులు ఈ ప్రమాదకరమైన ఉద్యమాన్ని విరమింపజేయడంలో సఫలీకృతులు కావడం ఒక సత్ఫలితంగా భావించవచ్చు.

ఐతే ప్రధానసమస్య ఇంకా అపరిష్కృతంగానే మిగిలిపోయి వుంది. అస్సాంలో ప్రవేశించిన విదేశీయులెవరైందీ నిర్ధారించడానికి ఏ సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలన్నదాంట్లో ప్రభుత్వానికీ, ఆందోళనకారులకు ఇంతదాకా ఏకాభిప్రాయం కుదరలేదు. 1951ని తీసుకోవాలని ఆందోళనకారులు కోరుతున్నారు; 1971ని తీసుకోవడం సమంజసమని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడ్తూంది. కడకు 1967 నాటి ఓటర్ల జాబితా ఆధారంగా పౌరసత్వం నిర్ణయించాలని రాష్ట్రపతి గవర్నరు సూచించారు. ప్రజాశ్రేయస్సు రాష్ట్రపురోభివృద్ధి దృష్ట్యా సమస్యను ఇకనైనా పరిష్కరింపజేయాలనే అభిప్రాయం ఆందోళనకారులకు వుంటే, ఈ 1967 ఓటర్లజాబితా ప్రతిపాదనకు వారు అంగీకరిస్తారు.

ఐనా ఏ దూరభయ్యాళ్ళక్రితమో బ్రతుకుతెరువు వెతుక్కుంటూవచ్చి, అస్సాంలో స్థిరనివాసమేర్పరచుకొని, స్వంత ఆస్తిపాస్తులు ఆర్జించుకుని, అస్సాంజీవితంలో భాగస్వాములైపోయి, వారిసంస్కృతితో తాదాత్మ్యం చెందిన 'విదేశీయుల'ను యింకా విదేశీయులుగా భావించడంతగునా? అందుకు రాజ్యాంగంసమ్మతిస్తుందా? ఒక వ్యక్తికి పౌరసత్వంఇచ్చి, ఓటుహక్కుకూడా కల్గించిన తర్వాత, నిష్కారణంగా దేశం నుంచి బహిష్కరించడం న్యాయమా? ధర్మమా? తరతరాలుగా స్థిరపడిపోయినవారిని ఒక్కసారిగా రాష్ట్రం విడిచివెళ్ళమంటే వాళ్ళు ఎక్కడికి వెళ్ళాలి? ఏమికావాలి? ఎట్లా బ్రతకాలి? వాళ్ళకుటుంబాలేమౌతాయి? ఆస్తిపాస్తులేమవుతాయి? వాళ్ళ బిడ్డల భవిష్యత్తు ఏమవుతుంది? ఈ విదేశీయుల వలనవల్ల అస్సామీయులకు అన్యాయం జరిగిన మాట వాస్తవమే అయినా, ఇన్నాళ్ళు వారుమౌనంగా వుండి ఇప్పుడొక్కసారిగా గొంతుమీద కత్తిపెట్టి మెడబట్టి బయటకు నెట్టడమన్నది మానవత్వమనిపించుకోదు,

కాబట్టి ఇది తొందరపడి పరిష్కరించవలసిన సమస్యకాదు; ఆవేశంలో ఆందోళనలో ఉద్యమాల ఉధృతంలో పరిష్కరించవలసిన సమస్యాకాదు. కొన్ని లక్షల మంది జీవితాలతో ముడిపడిన ఈ సమస్యను నింపాదిగా వివేకంగా ఆలోచించి పరిష్కరించడం జరగాలి.

ఇది అస్సాంరాష్ట్రం వరకేపరిమితమైనవిషయంకాదు. ఇదొకప్రమాదకరమైన ధోరణి. దీన్ని నేర్పుగా పరిష్కరించకపోతే, దేశ సమైక్యతకే ప్రమాదం. ఈ రోజు అస్సాంలో విదేశీయుల సమస్య వచ్చింది. రేపు మరొక రాష్ట్రంలో పర రాష్ట్రీయుల సమస్య రావచ్చు; ఇంకొక రాష్ట్రం పర ప్రాంతీయుల సమస్యగా పరిణమించవచ్చు కడకు దీనివల్ల రాష్ట్రా

జమీన్‌రైతు

లకు రాష్ట్రాలకు మధ్య, భాషకు భాషకు మధ్య వైషమ్యాలు వైమనస్యాలు పెరిగి దేశ భద్రతకే ముప్పు కల్గవచ్చు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను దూరదృష్టితో పరిష్కరించాలి; శాశ్వతంగా పరిష్కరించాలి. ★

విద్యార్థులకే కాలేజిల్లో ప్రవేశం కల్పించండి!

అసాంఘిక అరాజక కార్యకలాపాల్లో పాల్గొనే హైస్కూలు విద్యార్థులను కాలేజిల్లో చేర్చుకొనగూడదని రాష్ట్ర విద్యాశాఖ ఒక ఉత్తర్వుపంపినట్లు దినపత్రికల్లో వచ్చింది. అటువంటి విద్యార్థులు స్కాలర్ షిప్పు పొందుతుంటే, దాన్ని నిలిపివేయాలని కూడా ఉత్తర్వులు చేశారట.

విద్యార్థుల్లో దినదినానికి అవధులు మీరుతున్న క్రమశిక్షణను ఈ విధంగా కొంతవరకైనా అదుపులోపెట్టగల్గితే సంతోషమే. చదువుపేరుతో కాలేజిల్లో చేరి, చదువును గంగలో కలిపి, విచ్చలవిడిగా అదుపు ఆజ్ఞ పెద్ద చిన్న అన్నవేమాత్రం లేకుండాతిరిగే విద్యార్థులను విద్యార్థులనాల్నా? అటువంటి వారికి కాలేజిల్లో చేరే అర్హత లేకుండా చేయడమే మంచిది. అందువల్ల కాలేజిలు బాగుపడ్తాయి; ఇతర విద్యార్థులు బుద్ధిగా వుంటారు.

ఎక్కడ ఏరచ్చ, ఏగలభానైనా చూడండి; అందులో విద్యార్థుల ప్రోత్సాహం వుండక తప్పడంలేదు. ఒకప్పుడు విద్యార్థులు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. రాజకీయాలలో ప్రవేశించినా ఎంతో క్రమశిక్షణతో మెలిగేవారు, బాధ్యతాయుతంగా ప్రవర్తించేవారు. ఇప్పుడు విలువలన్నీ పోయాయి. కాలేజిలోకి అడుగుపెడ్తే అది విద్యాలయమేనా అనిపిస్తుంది. ఎప్పుడూ ఏదో ఆందోళనతో అశాంతితో, అదుపుతప్పిన వైఖరితో కళాశాల వాతావరణం కనబడ్తుంది. దీనికి విద్యార్థులందరూ బాధ్యులుకారు. చదువుకొని బాగుపడాలనే ఉద్దేశంతో కాలేజీల్లోచేరే విద్యార్థుల సంఖ్య ఎప్పుడూ ఎక్కువగానే వుంటుంది; జులాయితనంగా రౌడీయిజంగా తిరిగి కాలక్షేపం చేసే పిల్లకాయల సంఖ్య ఎప్పుడూ తక్కువగానే వుంటుంది. ఐతే ఎప్పుడూ ఈ తక్కువ మంది విద్యార్థులదే పైచేయిగావుంటుంది; వారివల్లనేవిద్యాసంస్థలు క్రమశిక్షణారాహిత్య నిలయాలవుతుంటాయి.

విద్యాశాఖవారు తలపెట్టిన ఈ కొత్త నిబంధనను హైస్కూళ్ళకేకాదు; కాలేజి విద్యార్థులకుకూడా అమలుజరపడం అవసరం. అసాంఘిక ధోరణులుకల్గిన విద్యార్థులకు కొంతకాలందాకా ఉన్నత విద్యాశాలలకానీ, ఉద్యోగావకాశాలుకానీ లేకుండా చేస్తేనైనా కళాశాలల్లో క్రమశిక్షణ ఏర్పడుతుందేమో చూడాలి. వయసుకాక పోతే భయానైనా క్రమశిక్షణ కాపాడాలి.

ఐతే ఈ నిబంధనలను అమలుజరపడంలో చాలా జాగ్రత్తగావుండాలి. ఒక్కొక్కసారి అమాయకులైన విద్యార్థులకు అన్యాయం జరిగే ప్రమాదం కూడా వుంది. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయం గనుక దీన్ని విచక్షణతో అమలు జరపాలి. బెత్తంతో బెదరించాల్సేకాని కొట్టకూడదన్నట్టుగా వుండాలి ఈనిబంధన.

నెల్లూరు —డి. ఎస్. మూర్తి

జనవాణి

విప్లవ రచయితలపై ప్రభుత్వం కక్షబుద్ధి!

నక్సలైటు ఉపాధ్యాయుడూ చెరబండరాజు (బి. భాస్కరరెడ్డి) ప్రాణాపాయస్థితిలో ఉన్నాడని తెలిసీ ఆయననూ, వరంగల్లులోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడూ, విప్లవకవీ 'లోచన్' (టి. రాజలోచన్)నూ, రాజ్యాంగపట్టం 311 ప్రకరణం 2వ భాగం ప్రకారం ఉద్యోగాలనుంచి తొలగిస్తూ, రాష్ట్ర గవర్నరు ఉత్తర్వులు జారీచేశారు. గవర్నరు నడ్డంపెట్టుకొని రాష్ట్రప్రభుత్వం కక్షబుద్ధితో విప్లవ రచయితలపై ప్రారంభించిన ఈ అణచివేత చర్యలు, అంతిమంగా భావప్రకటనా స్వాతంత్ర్యానికే ప్రమాదకారులవుతాయి. కాబట్టి ప్రజాస్వామికవాదులు సమీకృతులై పత్రికటనలు, మహాజర్లు, ప్రచారసభల ద్వారా దీన్ని నిరసిస్తూ, పై ఇద్దరినీ తమ ఉద్యోగాలలో చేర్చుకోమ్మని ప్రభుత్వాన్ని ఒత్తిడి పెట్టవలసిందిగా విజ్ఞప్తి. రచయితల సంఘాలు, ఉపాధ్యాయసంఘాలు, రాజకీయ విభేదాలకతీతంగా యిందు గురించి ఆందోళన సాగించాలని మనవి.

కావలి —కె. వి. రమణారెడ్డి
విరసం కార్యదర్శి

కరుణకుమార కథలపై పరిశోధన

తెలుగు కథాసాహిత్యానికి వాసివన్నెలు చేకూర్చిన కొందరు ప్రముఖ రచయితలను గురించి ఆం. ప్ర. సాహిత్య అకాడమీ ఒక పరిచయ వ్యాస సంకలనం ప్రచురించడానికి నిర్ణయించింది. ఈ ప్రముఖ కథా రచయితలలో శ్రీ 'కరుణకుమార' ఒకరు. వీరి అసలుపేరు కందుకూరి అనంతం అవి. ఈయన నెల్లూరుజిల్లాలో చాలాకాలం రివిన్యూశాఖలో ఉద్యోగం చేశారని తెలిసింది. ఈయనరచించిన బిళ్ళలమొలతాడు కయ్యూకాలువ, అంటుజాడ్యం, పోలయ్య మొదలైన పెక్కు కథలు నెల్లూరుజిల్లా గ్రామీణ జనజీవనానికి సంబంధించినవే.

వ్యక్తిగతంగా కందుకూరి అనంతం గారితో పరిచయం వున్నవారు, ఆయనను

—కొరవ 7వ పేజీలో

ఈమని శంకరశాస్త్రిగారి

గొప్ప వీణా కచేరి

నెల్లూరు టౌనుహాల్‌లో 13-4-80 తేది ఆదివారం

సాయంత్రం 6 గంటలకు

వైదిక శిఖామణి, గాన కళాప్రపూర్ణ.

శ్రీ ఈమని శంకరశాస్త్రి - వీణ

శ్రీ ల్లా వెంకటేశ్వరరావు - మృదంగం

టిక్కెట్లు:- వెంకటరమణ హోటల్, పొగతోట, కోమల విలాస్, చంద్రభవన్, ట్రంకురోడ్డులోను, ప్రోగ్రామ్ రోజు హాలువద్ద దొరకును.

ఇల్లు అమ్మకం

నెల్లూరు బాలాజీనగర్‌లో 47 అంకణాలు (66/60) స్థలం అందులో అన్నివసతులూ కల్గిన ఇల్లు అమ్మకానికి సిద్ధంగావుంది. ఎద్దులరేవు సంఘం బ్రిడ్జి సమీపంలో వున్న ఈ ఇల్లు కొనదలచినవారు ఈ క్రింది చిరునామాకు సంప్రదించండి.

బండి రామచంద్రారెడ్డి,
19/37-ఎ. బాలాజీనగర్ - నెల్లూరు,
ఫోను : 2332

కృతజ్ఞతలు

మేము కోరగానే శ్రమనుకోకుండా 31-3-80 తేది

"హోటల్ అశోక"

ట్రంకురోడ్డు - నెల్లూరు.

ప్రారంభోత్సవమునకు విచ్చేసిన
మన రెవిన్యూ మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి,
శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి, శ్రీ కె. వి. సుబ్బారెడ్డి యం. ఎల్. ఎ,
శ్రీ నెల్లూరు శ్రీరామమూర్తి యం. యల్. సి.
శ్రీ కలికి యానాదిరెడ్డి, యం. యల్. ఎ.
శ్రీ జి. వెంకయ్యనాయుడు బి. ఏ. బి. యల్.
శ్రీ సి. వి. సుబ్బారాయుడు తదితర పురప్రముఖులు
అందరికి మా హృదయ పూర్వక కృతజ్ఞతలు
స్నేహితులు, శ్రేయోభిలాషులు
మమ్ము ప్రోత్సహించమని ప్రార్థిస్తున్నాము.

మేనేజిమెంటు,
-హోటల్ అశోక.

మనం కోరినట్లు అది కాయదు- అది కాసినట్లు మనంకోసుకోవాలి- అట్లాంటి మామిడి కాపునుండి సత్ఫలితం రాబట్టాలంటే...

మామిడికి భారతీయ సంస్కృతికి ఏదో అవినాభావ సంబంధం ఉంది_బాబరు చక్రవర్తి మామిడిని భారతదేశపు అత్యున్నత ఫలంగా పేర్కొన్నాడు. ఉభకార్యమంటే మొదట ఉండాల్సింది మామిడి తోరణాలే గదా! పోతనగారి కోయిల లేత మామిడి జిగురుటెవ్వ్యతుంకేమీ తినదాయె.

ఇంత ప్రాముఖ్యంగల మామిడిచెట్టుతో వచ్చిన చిక్కంతా సక్రమంగాని (Irregular bearing) కాపుతోనే. ఒక సంవత్సరంలో ఎక్కువ కాపునిస్తే ('on' year) తరువాత సంవత్సరంలో అసలు కాయకపోవటమో లేక బహు కొద్దిగా కాయటమో ('off' year) మామిడికి అలవాటయితే-ఆ అలవాటు ఎలా మాన్పించాలా అనేది ఫలశాస్త్రనిపుణులకు ఒక పెద్ద సమస్య.

కాండం, ఆకులలోన్ని పోషక పదార్థాల పరిస్థితి కాపీను పెరగుదలను, పూతను నిశ్చయిస్తుందని చాలాకాలం నుంచి భావించడం జరుగుతుంది. మామిడి సక్రమం కాని కాపు ముఖ్యంగా నత్రజని లోపం వల్లనేనని, కాపును సక్రమం చేయాలంటే సరియైన సమయంలో ఆకులలోని నత్రజని స్థాయిని, నిర్ణయించబడిన స్థాయికి పెంచడంద్వారా కాపును క్రమబద్ధం చేయవచ్చునని వివిధ ఫలశాస్త్ర నిపుణులు అభిప్రాయ పడ్డారు.

ఆ తరువాత పరిశోధనలు, ఈ క్రమం

డాక్టర్ బ్రహ్మాండం నరసింహం
సిద్దారెడ్డి ఈశ్వర రెడ్డి
గుజరాత్ వ్యవసాయ విశ్వవిద్యాలయం

గాని మామిడి కాపును హార్మోనుల స్థితిగతులతో ముడిబెట్టినా, ఎక్కువభాగం పోషకపదార్థాల స్థితిమీదనే ఆధారపడి ఉందనటానికి సందేహంలేదని నిరూపించబడింది. ఐతే, మనకిప్పుడు సమస్య-ఆకులలోని పోషకపదార్థాల స్థితిని నిర్ణయించబడిన మొత్తానికి మనకు కావలసిన సమయంలో పెంచడం ఎలా?

మామిడి ఎక్కువగా వర్షాధార పరిస్థితులతో పెంచబడుతుండడంవల్ల సరియైన సమయంలో అంటే చెట్టుకు అవసరమయినప్పుడు, ఎరువులను నేలలోవేయడంద్వారా చెట్లుకు అందించవచ్చు అనేది సాధ్యం కాదు. అదీగాక ఈ పరిస్థితులలో నేలలో వేసిన ఎరువులనుంచి చెట్లు వ్రేళ్ళద్వారా గ్రహించే మొత్తంకూడా ఒక పెద్దప్రశ్నగా మిగిలిపోతుంది.

మామిడి వర్షాధార పరిస్థితులలో పెంచబడుతున్నది, ఎరువులను అవసరం వచ్చినప్పుడు నేలలోవేయడం,తర్వాత తగినంత నీరు కట్టడం సాధ్యంకాదు అన్న విషయాలు గుర్తించుకొని చూస్తే మనకు ఉపాయ - ఆకులమీద పోషకపదార్థాలను చల్లడం ఒక్కటే (Foliar spray of nutrients).

గుజరాత్ వ్యవసాయవిశ్వవిద్యాలయం, ఆనంద్ కేంద్రంలో లాంగ్రా రకపు మామిడి చెట్లపై జరిపిన పరిశోధనల్లో, పూత కాలంలోను, పిందెవేసే సమయంలోను ఆకులలోని నత్రజని, భాస్వరం స్థాయిలు మామూలుకంటే తక్కువ స్థాయికి తగ్గిపోవడాన్ని ఋజువు చేయడం జరిగింది. (ఈశ్వర రెడ్డి, నరసింహం) అంటే పూత రాలిపోవడం,

—కొరవ 11 వ పేజీలో

గ్రంథ సమీక్ష

నది

[పేజీలు 53,28 ప్రతులకు: సుధాకర్ మెడికల్స్, ట్రంక్ రోడ్, నెల్లూరు. వెల: రు 6 లు.]

కావ్యవస్తువు నది; కృతిపేరూ నది_ కృతికర్త శ్రీ మోనా. వస్తువు పాతదే-అయినా, పోకడ కొత్తపుంతలు తొక్కితే, రమణీయార్థ ప్రతిపాదకం అయితే, కళ్ళకద్దుకోవలసిందే.

వస్తువీక్షణంలో, కవిహృదయం ఉల్లోల కల్లోలమవుతుంది; ఆ గుండె అలజడిని, భావనలో సౌందర్యశోభితంచేసి, అక్షరావిష్కృతం చెయ్యటమే కళావజ్ఞ. అదే కవిప్రజ్ఞ. ఎదలో ఎటువంటి కదలికలేనప్పుడు భావనాప్రక్రియకు అవకాశం వుండదు. ఆలోటును భర్తీచెయ్యడానికి కొందరు కవులు, అలంకారాలను, శబ్దగతమైన పటాటోపాన్ని ఆశ్రయిస్తారు. ఈ 'విద్య' ఆలోపాన్ని కప్పిపేస్తుందని భ్రమపడతారు. అది కేవలం భ్రమే. ఎందుకంటే-పైకొన్న భావనా దారిద్ర్యాన్ని దీనావదానికి కవి ఎంత గట్టిడుల్నంచేస్తాడో అంతకంటె మిన్నగా ఆలోపం ప్రస్ఫుటమవుతుంది. ఇది ఒక్క "మోనా" విషయంలోనేకాదు-ఇటువంటి నెప్పరితనంతో మెప్పుపొందవచ్చునను కునే ఎవరి సంగతైనా యింతే.

"శిరవాగ్ని కళాహతలోఅ-ర్త్రివరేణు సైకతవీచాలంత్రులని" అనేది ఈ కోవలోకి చేరేదే.

నదీజీవనానికి, మానవజీవనానికి ఉభేదార్థ్వవసాయం చెప్పడం కవియుద్దేశం. కాని ఇదిఒక క్రమంలో చూపకపోవడం గమనించదగ్గ విశేషం. 'బాధించని కోరికలా వుంది ఆ నది!' అన్న వికోధాభాసంలో శైలపస్ఫురణవుంది. అయితే దీనికంటె ముందున్న పాదాలలో "పంకేరావికి పవ్వడి లేకుండ..అభిసరించే జ్యోత్స్నా సైభిసారిక" అనటంవల్ల కవి వర్ణనాక్రమాన్ని ఒక నియమంగా పెట్టుకోలేదని తేలుతుంది.

భాషలో ఆడంబరమూ, శైలిలో అలంకారికత ప్రధానంగా ఈ కావ్యలక్షణాలు. ఈ శబ్దాల తెప్పెటమోతలో, అలంకారికమైన వర్ణనాస్థౌల్యంలో, లలితకవితానాదం సన్నగిలిపోయింది; కవితాసుందరి కనుమరుగైంది.

మెడికల్

బోయి భీమన్న

రాజకీయ పదవీ భుగభుగ
నల్ల జీగింజల పొగ
అది మనిషిని ఉబ్బేస్తుంది
చివరకు చంపేస్తుంది.

అలంకారాలు, కవి ఊహలు 'నశక్తినే తప్ప భావనాబలాన్ని నిరూపించలేవు. "పర్వత స్తనాగ్రాలపై - వయ్యాదలాలయ్యమంది" రమ్యమైనఊహ. ఇటువంటిఊహలలో తానూగుతూ, మనల్నీ ఊపేస్తాడు. దాదాపు కావ్యమంతా యిటువంటి ఊహలే దట్టంగా అలముకొనివున్నాయి.

శబ్దశక్తి, అర్థవ్యక్తి, వ్యంగ్యస్ఫూర్తి-వీటిమీద కవికి గుప్తివున్నట్లు తోచదు. మాటం పేర్పుమీద, అలంకారాలపైనా ఈ కవికి వున్న మోజు ఒకపోజుగామారి కావ్యత్వాన్ని భంజిస్తుంది.

"విలోల శఫరనేత్రమై, వివీలగాత్రమై...." అనలే శఫరనేత్ర; అతి చాలన్నట్లు "లోల" అయినా కాకుండా, 'వి' అనే ఉపసర్గచేర్పు-ఇటువంటి వ్యర్థ విశేషణాలు కావ్యానికి ఉత్కర్షను కలిగించవు. పైపెచ్చు కవి దౌర్బల్యాన్ని చాటుతాయి.

అయితే రామరాజ భూషణుడు-'లోల శఫరీవీరస కటాక్షకాంతి....' అనలేదా? అక్కడ సార్థకము. ఇక్కడ నిరర్థకమా? అని ఎదురు సవాల్ విసరవచ్చు నిజమే భట్టుమూర్తివాడినా, మరేదిట్టకవివాడినావ్యర్థపదం వ్యర్థపదమే. కాని ఒక సూక్ష్మంపువివక్షకవికి - అందులోనూ, అక్షరగణవిజ్ఞతిశాలై నదిచేస్పున్నాడు రాసేవారికి ఇటువంటి తొందపాటుంపు యిప్పకతప్పదు. మాత్రాగణాలతో నడిచేగేయాలలు, విపుమరాహిత్యగమనంతోపాగే పచనకవితలకు ఈ సడలింపు చెల్లదు.

—కొరవ 11 వ పేజీలో

కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.



20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్ లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.

ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది. మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త
నిప్పో
సూపర్ బ్యాటరీ

సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత, ఇండో నేషనల్.

తురిమెర్ల ప్రాథమికారోగ్య కేంద్రం అసలు పనిచేయడమే లేదా?

> డాక్టర్లు లేరు-
> సిబ్బంది లేదు-
> బూజు దుమ్ము
> ధూళితో ఆస్పత్రి
> పాడుబడి వుంది!

వర్షాకాలం కల్గించ గలిగిన సౌకర్యాలే తక్కువైతే, ఆ సౌకర్యాలుకూడా ప్రజలకు అందుబాటులోకుండా పోతున్న దృశ్యాలు అసంఖ్యాకం. అందులో ముఖ్యమైంది వైద్యసౌకర్యం. చిన్నజ్వరం తగ్గితే కొద్ది. మందు మాకులకు కేటాయింపులు కొద్ది. డాక్టర్లు తదితర సిబ్బంది కొద్ది.... ఆ కొద్దిలూడా సామాన్య ప్రజలకు అందుబాటు కావడంలేదు. వర్షాకాల్లో ఆస్పత్రులంటేనే ప్రజలలో చెడు అభిప్రాయం నాటుకొనిపోయింది. ఇటీవల రెండునెలలపాటు జరిగిన డాక్టర్లసమ్మెకు వర్షాలనుంది సానుభూతి రాలేదంటే, వర్షాలలోవున్న ఆ అభిప్రాయమే కారణం.

వైద్యసౌకర్యాన్ని పల్లెటూరి ప్రజలకు అందుబాటు చేయడానికి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల కార్యక్రమం అమలుజరిగింది. ఒకటి రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు లేని వంచాయతి సమితిలేదు. ప్రతి కేంద్రంలో ఇద్దరికి తక్కువగాకుండా డాక్టర్లుంటారు. ఈ కేంద్రాలు, ఈ సిబ్బంది ప్రజలకు పూర్తిగా ఉపయోగపడేట్లుంటే, గ్రామాలలో వేదసాధకు వైద్యం కొరత చాలవరకు తీరతుంది. కాని అవి సరైన స్థితిలో లేవు. డాక్టర్లు సిబ్బంది అక్కడ కాపురముండరు; చుట్టపుచూపుగా ఆకేంద్రాలను విజిట్‌చేసి పోతుంటారు. అంటే అవసరానికి వైద్యసహాయంగాని, చికిత్సా సౌకర్యం కాని వుండదు. నిధుల కొరత సరే షరామామూలే; అందువల్ల అవి ప్రజలకు సన్నిహితం కాలేకపోతున్నాయి; వారికి వుపయోగపడలేకుండా పోతున్నాయి ఏకోపాధ్యాయ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఒకే స్థితిలో వుంటాయి. స్వయం రాజా స్వయం మంత్రి అన్నట్లు; ఇందుకు తాజాతార్కాణం బుచ్చారెడ్డిపాళెం సమితిలోని తురిమెర్ల ఆరోగ్యకేంద్రం.

కిలో ఏకో ఇతర కార్యక్రమం మీద ఎం. ఎల్. ఎ. శ్రీ టి. సుందర రామయ్య, వి. ఆర్. ఓ., శ్రీ సామంతు నుబ్బారెడ్డి, శ్రీ మాదాల జానకిరాం, కోపూరు భూమి లభిన్యద్ది బ్యాంకి సెక్రెటరీ శ్రీ కృష్ణారెడ్డి తురిమెర్లకు పోయారట ఏమి బుద్ధిపుట్టిందో, ఏమి అవసరం కలిగిందో అందరూ ఆరోగ్య కేంద్రాన్ని వందర్శించారట. అది బాగ్ అయి వుంది. దుమ్ముధూళితో, బూజుగీజుతో అది పాడుబడివుంది. అది ఏనాడైనా తెరవబడినట్లు కాని, రోగులు వచ్చిపోతువున్నట్లు కాని సూచనలు వెతికినా కనుపించలేదు. ఇదేమిటని అడిగితే ఎవ్వరూ ఇంతేనని చెప్పారట. ఆ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది ధైర్యానికి, ఆ గ్రామస్తుల ఓర్పు సహనానికి మెచ్చుకోవాలి!

ఆ ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లున్నారు-డాక్టర్ శ్రీమన్నారాయణ సీనియరు; డాక్టర్ వి. ప్రసాదరావు జూనియర్ డాక్టర్. శ్రీమన్నారాయణకు అక్కడ క్వార్టర్సు వున్నాయి; కాని ఆయన కాపురముండేది నెల్లూరులో. ఆయన ఆరోగ్యకేంద్రానికి పోవడం అరుదట. ఆకోలాపోలేదు; నెలపూలేదు. రెండవడాక్టరు కాపురం బుచ్చారెడ్డిపాళెమట. ఎం. ఎల్. ఎ. బృందం తురిమెర్లకు 11-15 కు పోతే రెండవడాక్టరు 12-45కు వచ్చారట; తనకు ఆరోజు ఆస్పత్రిలో డ్యూటీలేదని చెప్పారట. డాక్టర్లిద్దరూగాక బ్లాక్ ఎక్స్‌టెన్షన్ ఎక్యూకేటరు, హెల్త్ సూపర్‌వైజరు, కాంపౌండరు, లాబ్ టెక్నీషియన్, కలరా వర్కర్, కంప్యూటర్, అటెండరు, యు.డి.సి., హెల్త్‌విజిటర్, ఎ. ఎన్. ఎం. ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుబంధంవుండిన సిబ్బంది. ఇందులో ఎ. ఎన్. ఎం. శ్రీమతి మేరీ రత్నపీతవ్ప ఇంకెవరూ ఆస్పత్రిలోలేరు. ఆస్పత్రి పనిచేసుండేకదా వారుండడానికి; పుల్లయ్యగారనే హెల్త్ అసిస్టెంటుకూడా వుండినాడట; ఆయన ఆస్పత్రికి సుదండం దిండినవాడో కాదోమరి!

ఇదీ సంగతి. చూడబట్టి తురిమెర్ల ఆరోగ్యకేంద్రం సంగతి బయటపడింది. అవ్నీ ఈ విధంగానే దుస్థితిలో వున్నాయని చెప్పము కాని, ఎక్కువభాగం ఈ విధంగానే వున్నాయని చెప్పవచ్చు. ఇని ఈ

—కొరవ 12 వ పేజీలో

జిల్లా వార్తలు

టరీ శ్రీ కృష్ణారెడ్డి తురిమెర్లకు పోయారట ఏమి బుద్ధిపుట్టిందో, ఏమి అవసరం కలిగిందో అందరూ ఆరోగ్య కేంద్రాన్ని వందర్శించారట. అది బాగ్ అయి వుంది. దుమ్ముధూళితో, బూజుగీజుతో అది పాడుబడివుంది. అది ఏనాడైనా తెరవబడినట్లు కాని, రోగులు వచ్చిపోతువున్నట్లు కాని సూచనలు వెతికినా కనుపించలేదు. ఇదేమిటని అడిగితే ఎవ్వరూ ఇంతేనని చెప్పారట. ఆ హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది ధైర్యానికి, ఆ గ్రామస్తుల ఓర్పు సహనానికి మెచ్చుకోవాలి!

ఆ ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్లున్నారు-డాక్టర్ శ్రీమన్నారాయణ సీనియరు; డాక్టర్ వి. ప్రసాదరావు జూనియర్ డాక్టర్. శ్రీమన్నారాయణకు అక్కడ క్వార్టర్సు వున్నాయి; కాని ఆయన కాపురముండేది నెల్లూరులో. ఆయన ఆరోగ్యకేంద్రానికి పోవడం అరుదట. ఆకోలాపోలేదు; నెలపూలేదు. రెండవడాక్టరు కాపురం బుచ్చారెడ్డిపాళెమట. ఎం. ఎల్. ఎ. బృందం తురిమెర్లకు 11-15 కు పోతే రెండవడాక్టరు 12-45కు వచ్చారట; తనకు ఆరోజు ఆస్పత్రిలో డ్యూటీలేదని చెప్పారట. డాక్టర్లిద్దరూగాక బ్లాక్ ఎక్స్‌టెన్షన్ ఎక్యూకేటరు, హెల్త్ సూపర్‌వైజరు, కాంపౌండరు, లాబ్ టెక్నీషియన్, కలరా వర్కర్, కంప్యూటర్, అటెండరు, యు.డి.సి., హెల్త్‌విజిటర్, ఎ. ఎన్. ఎం. ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనుబంధంవుండిన సిబ్బంది. ఇందులో ఎ. ఎన్. ఎం. శ్రీమతి మేరీ రత్నపీతవ్ప ఇంకెవరూ ఆస్పత్రిలోలేరు. ఆస్పత్రి పనిచేసుండేకదా వారుండడానికి; పుల్లయ్యగారనే హెల్త్ అసిస్టెంటుకూడా వుండినాడట; ఆయన ఆస్పత్రికి సుదండం దిండినవాడో కాదోమరి!

ఇదీ సంగతి. చూడబట్టి తురిమెర్ల ఆరోగ్యకేంద్రం సంగతి బయటపడింది. అవ్నీ ఈ విధంగానే దుస్థితిలో వున్నాయని చెప్పము కాని, ఎక్కువభాగం ఈ విధంగానే వున్నాయని చెప్పవచ్చు. ఇని ఈ

—కొరవ 12 వ పేజీలో

గ్రామాధికారులుకూడా కాలంతోపాటు మారాలి!

రెవిన్యూమంత్రి శ్రీ జనార్దనరెడ్డి ఈ సారి జిల్లాలో ఏర్పమ్మున వారంరోజుల పాటు మకాంవేసి, తోజుకొక తాలూకా చొప్పున పర్యటించినారు జిల్లాలో జనార్దనరెడ్డి పర్యటన, ఆది పర్యటనగా వుండదు; తిప్పటగావుంటుంది. వగలే వెన్నెల ఆయనకు; మనకు ప్రాణం పోతుంటుంది, ఆపసోపాలు పడ్తుంటాము; కానీ జనార్దనరెడ్డి మాత్రం హుషారుగా, ఉత్సాహంగా తిరుగుతుంటారు. మిత్రుడు ముదాల తావకిరామ్ అన్నట్లు మంత్రిపదనిలోనే వుండేమో ఆ మజా! కాకుంటే ఈ ఎండల్లో తోజుకొక తాలూకా తిరగడమన్నది మంత్రులకుతప్ప మనబోంట్లకు సాధ్యమా?

31 తేది వచ్చారు జనార్దనరెడ్డి. ఆ సాయంకాలం వాకాడు నుంచి నెల్లూరువచ్చి కావలి తాలూకాకు వెళ్ళాడు, 1 తేది గూడూరు తాలూకా, 2 తేది ఆత్మకూరు, 3 వాకాడు, 4 నెల్లూరు, కోపూరు, ఇంకా రేపు (6 తేది)కూడా వుంటున్నాడిక్కడే.

కావలిలో కార్యక్రమాలు టూకీకే పరిమితం. రాత్రికి ఆర్.డి.ఓ. కార్యాలయావరణలో రెవిన్యూ గెస్ట్‌హౌసుకు, తర్వాత వెంగళరావు నగర్లో సహకార వ్యవసాయాభివృద్ధి బ్యాంకు భవనానికి రిబ్బన్లు కత్తిరించాడు.

> వారం రోజుల
> జిల్లా పర్యటనలో
> రెవిన్యూ మంత్రి
> హెచ్చరిక!

జనార్దనరెడ్డిలో ఒక విశేషం వుంది.. మనం ప్రభుత్వాన్ని విమర్శిస్తే తనను విమర్శించినట్లు భావిస్తాడుకాని, తాను మాత్రం కుండబద్దలు కొట్టినట్లు ఉన్నమాటంటాడు. ముఖ్యంగా సహకార సంస్థలు వగైరా విషయంలో వాలావాస్తవిక దృష్టితో మాట్లాడాడు. వ్యవసాయాభివృద్ధి బ్యాంకులు నష్టం పెట్టుకొని కొందరు పెద్దలు అప్పులు మీద అప్పులు తీసుకొని దుర్వినియోగం చేస్తున్నారని అయనన్నాడు. దాన్ని విచారించడానికి పాస్‌బుక్స్ పద్ధతి ప్రవేశపెట్టాలన్నాడు. రైతులకు ఒకేసంస్థద్వారా రుణాలు మంజూరుకావడానికి అగ్రికల్చరల్ బ్యాంకు ఏర్పాటుచేస్తున్నామన్నాడు. మొన్న మార్చి నెలాఖరుకు జిల్లాలో వ్యవసాయాభివృద్ధి బ్యాంకుద్వారారైతులకు 26 లక్షలు మంజూరు కావల్సివుంటే, కేవలం 10 లక్షలుమాత్రమే అప్పులిచ్చారట. బ్యాంకు నిబంధనలే అందుకు కారణమని; అవి సడలించాలని అన్నారు. సభను కలెక్టరు శ్రీ ఎన్ వి ప్రసాద్ అధ్యక్షించారు.

తర్వాత సోర్వోదయ దాయర పాఠశాలా భవనానికి శంకుస్థాపన చేస్తూ' లోగడ జిల్లాలో అవసరముందా లేదా అనే విచక్షణ లేకుండా ఇష్టం వచ్చిన చోటంతా స్కూళ్ళు ప్రారంభించారని; వాటిలో ఏవి అవసరమో, ఏవి అనవసరమో త్వరలో నిర్ణయించబోతామని మంత్రిఅన్నారు. సభను అధ్యక్షించిన ఎమ్మెల్యే శ్రీ కె. యానాదిరెడ్డి సర్వోదయ స్కూళ్లో రాజకీయాలతో సంబంధం లేకుండా అడ్మిషన్లు జరగాలన్నాడేమిటని

చివర్న అవహర్ధారతి స్నాతకోత్సవం. అంటే పట్టాలనబడే డిగ్రీకాగితాల పంపకమన్నమాట. సభ కళకళలాడింది. ప్రిన్సిపాల్ శ్రీ వై. వి. చలపతిరావు స్వాగతం చెప్పి, కళాశాల వార్షిక నివేదిక చదివారు. సభను కలెక్టరు శ్రీ ప్రసాద్ అధ్యక్షించి, యువకులు సమాజంలో మూఢనమ్మకాలు, వరకట్నాలు, అంటరానితనం వగైరా దురాచారాలను నిర్మూలించాలన్నారు. రెక్టార్ శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి కళ్ళిపోయిన నేటివిద్యావిధానంలో మార్పు వచ్చే సూచనలు కనుమరుగు మేరలో కాన

—కొరవ 12 వ పేజీలో

ఆశ్చర్యపడకండి

రాజ్యాంగ సవరణలమీద మేధావుల సదస్సు

సాధారణంగా మన రాజకీయాల్లో జరిగే సదస్సు సమావేశాలు దృక్కోణంలో, ప్రయోజనంగా ఉండవు. అంటే సినిమా జీవితాన్ని దర్శించి తరించే సభలేకాని, ఆలోచనను కదిలించే ఉపన్యాసాలను వినిపించజేసే సభలుగా వుండడంలేదు. అలే ఇటీవల ఎందువల్లనో ఆ దోరణిలో కాస్త మార్పు వస్తూంది. కళాశాల్లోకూడా మేధావుల సభలు ఏర్పాటవుతున్నాయి. అందుకు ఉదాహరణగా ఈవారం వి ఆర్. కాలేజి, సర్వోదయా కాలేజిల్లో జరిగిన రెండు సదస్సులను పేర్కొనవచ్చు.

సర్వోదయ కళాశాల రాజకీయ శాస్త్ర విభాగంవారు 30, 31 తేదుల్లో రాజ్యాంగ

సభలు & సమావేశాలు

సవరణలమీద చక్కని సదస్సు ఏర్పాటు చేశారు ఈసదస్సు ఏర్పాటుకు యు.జి.సి. వారు ఏదువేలరూపాయలిచ్చారట. వారు ఇవ్వడం విశేషంకాదు; వీరు సద్వినియోగం

—కొరవ 10 వ పేజీలో

లాడ్జి అమ్మబడును

నెలకు రు 1000-00 నికరలాభముంతో, అన్ని సౌకర్యముంతో నడుచుచున్న కామన్‌వెల్త్ లాడ్జి పర్సినల్ తోసహా అమ్మబడును. ధర సుమారు రు 16,000 వలయువారు వెంటనే సంప్రదించండి. (Owner leaving Sullurpet.)

సరిత రెస్ట్ హౌస్

(రిజిస్టర్డు)

జి. ఎన్. టి. రోడ్ - సూళ్ళూరుపేట

ఆందరికీ ఆందుబాటుగా త్రుంకురోడ్డులో

"జెరాక్స్" (ఫోటో స్టట్ కాపీయింగ్ సెంటరు)

ప్రొసీడ్సు, లెటర్లు, కోర్టు, రిజిస్టరు, డాక్యుమెంట్లు, స్కూలు మరియు ఇతర సర్టిఫికేట్లు, లైసెన్సులు, యింక్, స్టెంసిల్, బిల్డింగు ప్లానులు, డయాగ్రమ్ములు మొదగునవి కాపీ చేసి సకాలములో డెలివరీ యివ్వబడును.

గుప్తా ఏజన్సీస్

14/404 త్రుంకురోడ్డు, నెల్లూరు.

(కోర్టు క్యాంటీన్ ఎదురు వీధిలో)

డీలర్లు: EXIDE బ్యాటరీలు-M. R. P. సర్వీసింగ్ ఛార్జీలు లైసెన్సు మిల్లు రబ్బరు కోల్స్.

శుభాకాంక్షలు



గూడూరు తాలూకా, చెన్నూరు గ్రామ వాస్తవ్యులు, శ్రీ మిరియాల చెంచురామయ్య గారి కుమారుడు నెల్లూరు ఎక్స్-రే హోం శ్రీ రాములు గారి మేనల్లుడు

ఎం. రామచంద్రరావుకు జంతుశాస్త్రమునకు సంబంధించిన సంతానోత్పత్తి ప్రక్రియలపై పరిశోధన చేసి నందులకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయము- తిరుపతి వారు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (Ph. D.) డిగ్రీని బహూకరించిన సందర్భమున,

మా శుభాకాంక్షలు

FRIENDS & RELATIVES

నెల్లూరు వచ్చినట్లుంది
విద్యార్థికుడు

మంత్రి

వేనేతమంత్రి శ్రీ సి.దాస్ శేదితిరయం హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లోవచ్చి సాయంకాలం 4 గంటలకు తిరువతి వెళ్తారు. ఆక్కడ ఆయన వినిన్నింగ్ మిత్స్,ఆవకో వగైరాలు చూస్తారట.

చక్కెర ఫ్యాక్టరీ మూతపడ్తుందా?

వదేళ్లవుంది ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే, రోజుకు 1250 టన్నులచెరకు అరగగ్గిన ఫ్యాక్టరీ, ఈ సీజ్ మొత్తం మీద వదమూడు రోజులే వనిచేసి, హెచ్చు తక్కువ రెండు వేల టన్నుల చెరకు మాత్రమే ఆడించడంపే, మూత పడక ఏమవుతుంది?

వైగా రైతులకు ఫ్యాక్టరీమీద ఏనాడో నమ్మకం పోయింది. ఒక చెరకు రైతు అన్నట్టు వాళ్ళిప్పుడు 'చెరకురా చెడేవు' అనుకుంటున్నారు. టన్నుకు రు 125డాయిస్తామని చెప్పి, చివరికి రు 92డాకాదో చేతిలో పెడితే, ఇక నమ్మకం ఎట్లావుంటుంది? చెరకుపండే ఫ్యాక్టరీకి అండ చేయాలనే ఉత్సాహం ఎవరికి వుంటుంది? వై సీజన్‌లో నెల్లూరు, కోవూరు తాలూకాల్లో చెరకు సాగుచేసే రైతు కలికానికూడా దొరక్కపోయినాఆశ్చర్యంలేదు, ఒకవేళ నష్టానికి సిద్ధపడి ఎవరైనా చెరకు వేసినా, అది ఆ ఫ్యాక్టరీకి వేగుపొయ్యకూడా రాదు; వారం పదిరోజులు వనిచేసి మళ్ళీ గోళ్ళుగిల్లుకొంటూకూచోకతప్పదు. అసలు ఈసంవత్సరం ఫ్యాక్టరీనడపడమే పెద్ద చర్చ అయింది. నడిపినా నడపకున్నా 60 లక్షలు నష్టమట. నడపాల్నా వద్దా అన్నదొక ధర్మసందేహమయింది. కడకు ఎందువల్లనో నడపడానికే నిర్ణయించుకున్నారనుకోండి. నడిపినా నడపకున్నా, ఉద్యోగులకు జీతభత్యాలు, ఫ్యాక్టరీ నిర్వహణ ఖర్చులవగైరాలు భరించకతప్పదు. కదా? వైగా ఫ్యాక్టరీ నిర్మాణానికిచేసిన అప్పులమీద ఏటా 38 లక్షలు వడ్డీ చెల్లించాలట.

ఈ పరిస్థితుల్లో ఫ్యాక్టరీ మూతపడడం తప్పనిసరి అవుతుంది. మరి మూతపడితే దానిగతి ఏమిటి? భవిష్యత్తేమిటి? ఒక్క మనఫ్యాక్టరీయేకాదు; రాష్ట్రంలో సహకారరంగంలో నెలకొల్పిన ఫ్యాక్టరీలన్నీ ఈ స్థితిలోనే వున్నాయి. ప్రభుత్వం ఏమిచేస్తుందో, వీటినెల్లా ఆగువపడుస్తుందో చూడాలి.

ఫ్యాక్టరీలో పనిచేసే 178 మంది కార్మికులను లేఆఫ్ ఇవ్వడానికి నిశ్చయించామని శాసనసభలో మంత్రిగారిచేసిన ప్రకటనమీద ఫ్యాక్టరీ కార్మికులు ఆందోళన చెందుతున్నారు. లేఆఫ్ ఇవ్వడానికి చేదంటూ కార్మికులు యూనియన్ తరపున కోర్టులో దావావేశారు.

చక్కెరఫ్యాక్టరీ మన తల్లాకు లేకలేక కలిగిన ఒక్కగానొక్క దానివరిక్రమం. ఏరు కోట్ల రూపాయలంతో స్థాపించిన ఫ్యాక్టరీ సమర్థంగా పనిచేస్తే, వందలాది కార్మికులే కాదు; నెల్లూరు, కోవూరు తాలూకా రైతాంగంకూడ ఆగువపడ్తారు. కావీ దానిరాత ఇట్లావుంది!

కోర్టు బహిష్కరణ

గ్వాలియర్ హైకోర్టు ప్రాంగణంలో న్యాయవాదులమీద పోలీసులు జరిపిన దౌర్జన్య కాండకు నిరసన తెలియజేస్తూ లాయర్లు 8వేది కోర్టులబహిష్కరించారు.

ఈరోజే కోర్టులు బహిష్కరించినంత మాత్రాన నిరసన వెల్లడవుతుందా? ఏ ఓరేగింపో లేదా బహిరంగసభో పెడ్తేకదా అందరికీ తెలిసేది!

హోటల్ అశోక

ఉన్నతస్థాయి హోటల్ నిర్వహణలో సిద్ధహస్తులు, మద్రాసు - విమో విజయా లాడ్జిద్వారా సుపరిచితులు అయిన నెల్లూరీయులు శ్రీ కె. మాలకొండయ్యచౌదరి, సెంట్రల్‌బ్యాంకి ఎదురుశ్రేణిలో బ్రహ్మం గారిమీద "హోటల్ అశోక"ను నెలకొల్పి, 31 వేది సాయంత్రం రెవెన్యూ మంత్రి శ్రీ ఆనంరెడ్డిచేత ప్రారంభోత్సవం జరిపించారు. మాలకొండయ్యగారే కాక, హోటల్ భాగస్తులు శ్రీయుతులు కె. రవీంద్రనాథ్, టి. రాఘవయ్య, కె. ఉమా మహేశ్వరరావులుకూడా మంత్రిని మంగళవాద్యంతో స్వాగతించారు.

పి. సి. సుబ్బరాయుడుగారి మూడంతస్తుల సౌధమ్మిళితభవనం యిది. క్రింద ఇండియన్ రెస్టారెంటు, పైన గదులు; ఆపైన సభలకు, సమావేశాలకు, విందులు వివాహాలకు సరిపోయే ఒక పెద్దహాలు....అన్నివిధాల హోటల్ అశోక అనుకూలంగా, సౌకర్యంగావుంది.

ప్రారంభసభలో అనుభవము, సమర్థతగల మాలకొండయ్య చౌదరి ఆధ్వర్యంలో 'అశోక' లాభదాయకంగా స్థాయితగ్గకుండా నడవగలదనే విశ్వాసాన్ని శ్రీ ఆనంరెడ్డి ప్రకటించారు. పి.సి. సుబ్బరాయుడుగారు ఏపనిచేసినా ప్రతాహితైకంగా కూడావుంటుందని అభివందించారు. సభకు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షత వహించారు. నిర్వాహకులు పక్షంగా శ్రీ ఆకుల సుబ్రహ్మణ్యం ఆహూతులను స్వాగతించారు. జి. వెంకయ్యనాయుడు, కె వి. సుబ్బారెడ్డి, నెల్లూరు క్రీడామూర్తి, పి. సి. సుబ్బరాయుడు ప్రసంగించారు.

మద్రాసు, హైదరాబాదు 'అశోక'లవలెనే ఈ 'అశోక'కూడా ఇటు ప్రజలకు సౌకర్యాన్ని, ఆటు ప్రొప్రయిటర్లకు లాభాన్ని, భవన యజమానికి ఆకర్షణీయమైన బాడుగను సమకూర్చాలని మా ఆకాంక్ష, విజయోభవ!



కుమారి రాజ్యలక్ష్మి

కొన్ని పువ్వులు విరిసీవిరియకముందే నేలరాలిపోతాయి. ఆ పూవే విరబూస్తే ఎంత సౌరభం వెదజల్లేదో అవి మనం అనుకునేట్లుచేస్తూ, అట్లా రాలిపోయిన కుమారి రాజ్యలక్ష్మి. న్యాయవాది శ్రీ మద్దారి మల్లికార్జునరావు తనయ తనమె. బొంబాయిలో విజ్ఞానశాస్త్రంలో పరిశోధనచేస్తూ, ఇటీవలనే థీసిస్ సమర్పించి, మొన్న 18 వేది అకస్మాత్తుగా కన్నుమూసిన చిరుశాస్త్రజ్ఞురాలు.

వర్ధమానసమాజం కొత్త కార్యవర్గం

వర్ధమాన సమాజానికి ఎన్నికలు వేది తర్వాత, మొన్న 30 వేదిన ఎన్నికలు జరిగాయి. ఒక్క కార్యదర్శితప్ప, మిగతా

—కొరవ 7 వ పేజీలో



దాసరి నారాయణరావు

డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు

సమర్పించు

ఏ. ఏ. కంబైన్స్



ఈస్టమన్ కలర్

నెల్లూరు శ్రీనివాస మహాలులో

రోజు 3 ఆటలు

మ॥ 2-30 సా॥ 6-30 రాత్రి 10-00

పంపిణీదారులు :- కనకదుర్గా ఫిలింస్,
నెల్లూరు.

రాజ్యసభ ఎన్నిక

(మొదటి పేజీ కొరవ)

కాంగ్రెస్‌నాయకులు తమ ఓట్లకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకున్నారు. ఒక్కొక్క అభ్యర్థికి కేటాయించిన ఓటర్ల మీద ఒక్కొక్క మంత్రికి అధిపత్యం ఇచ్చారు. డిన్నర్లు, లంచ్‌లు, బ్రేక్‌ఫాస్టులలో ఆయా అభ్యర్థులు, ఓటర్లు కలియడం, ప్రతిచోట ముఖ్యమంత్రిగారు దర్శనమీయడం, అభయహస్తాలు పొందడం.... అంతా పకడ్బందీగానే జరిగింది. ఫలితాలు చూసిన తర్వాత ఇవన్నీ కేవలం ప్రహసనా లనిపిస్తున్నది

కాంగ్రెస్ నాయకులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు; పైకిపోతు గాంభీర్యంలో వుండినారుకాని; లోపలమాత్రం ఏదో అవ్యక్తమైన భయం వారిని వేధిస్తూనే వుండింది. ప్రారంభంలో వున్న ధైర్యం చివరలో లేదు. ఎవ్వరైనా సర్వారాయుడు చౌదరి ఎన్నికలరంగంలో దిగినాడంటే, అందరూ ఆశ్చర్యపోయి తీరవలసిందే. ఆయన గెలుపుకు సందేహం వుండదు. పైగా ఈసారి జనార్దనరెడ్డి మద్దతు లభించింది. అందువల్ల చౌదరిగారి విజయం పట్ల ఎవ్వరికీ ఎటువంటి సందేహాలూ లేరు కాని బాబుల్‌రెడ్డిగారిదే ఆఖరున కాస్త భయం కల్గించినట్లుంది. అధికార అభ్యర్థి ఓడిపోయి బాబుల్‌రెడ్డిగారు గెలుస్తారా అనే భయ సందేహాలు పీడించాయి. వారి అనుమానం నిజమని ఓట్లరు జావుచేశాయి. అధికార అభ్యర్థిఅయిన స్వామినాయక్, బాబుల్‌రెడ్డి నువ్వా నేనా అంటూ వందాలువరి, నాయక్‌కంటే ఒక్క ఓటు ఎక్కువవచ్చి కూడా బాబుల్‌రెడ్డికి రెండవఓట్లు లేవు. లేకుంటే కాంగ్రెస్ నాయకులు సందేహించిన ప్రమాదం జరిగిపోయివుండేది.

ఐదుగురు అధికార అభ్యర్థులు తొలి లెక్కింపులోనే ఎన్నికకాకపోవడానికి ఏ ఒక్కరిని పేరుపెట్టి నిందించలేము. ఆ దొంగలను నిర్ధారించలేము. కాని నాయక్ గండం ఎదుర్కోవలసి రావడానికి కాంగ్రెస్‌పార్టీలోని అసమ్మతి వర్గీయులే కారకులని అనుకోబడుతున్నది. వారి ఓట్లన్నీ నాయక్‌కు కేటాయించబడ్డాయని: నాయక్‌కు అన్నిఓట్లు తరుగు వచ్చాయంటే, వారి విద్రోహమే కారణమని అధికార వర్గాల ఆరోపణ. అధికార అభ్యర్థిని ఓడించడంద్వారా చెన్నారెడ్డిని అపఖ్యాతి పాలు చేయాలనే దురుద్దేశ్యంతో ఈపని చేశారని కూడా అనుకోబడుతున్నది. రహస్య ఓటింగు: ఎవరు ఎవరికి వేశారో వారికి తెలియాలి, దేవుడికి తెలియాలి. అంతేకాని ఇతరులు ఎట్లా ఖచ్చితంగా చెప్పగలుగుతారు?

మొత్తం ఓట్లలో పది చెడిపోయాయట. శాసనసభ్యులంతటివారికి ఓటు చేయడం చేతకాలేదనుకోగలమా? మామూలు ఓటరుకు ఇచ్చినట్లు, మాదిరి బ్యాలెట్ పత్రాలు పంపకం అయ్యాయి. అంటే ఎట్లా ఓటుచేయాలనే విషయంలో బోధన కూడా జరిగిందన్నమాట. అయినా శాసన సభ్యులు పొరపాటుపడ్డారనుకోవాల్నా? ఏ మో: పది ఓటుచెడిపోయ్యాయంటే మామటుకు మాకు విచిత్రంగానేవుంది.

★

శుభాకాంక్షలు

సరిత నర్సింగ్ హోమ్

16-819 జేమ్స్ గార్డెన్స్,

నెల్లూరు-2

డా॥ పూండ్ల శ్రీనివాసులురెడ్డి

ఎం. బి. బి. యస్. డి. ఎల్. ఓ.

(చెవి, ముక్కు గొంతు వైద్యనిపుణులు)

ప్రారంభించిన శుభ సందర్భమున

మా శుభాకాంక్షలు

ఇట్లు,

శ్రేయోభిలాషులు

1. బస్వారెడ్డి గోపాల్‌రెడ్డి, లక్ష్మీపురం, నెల్లూరు.
2. చేవిరెడ్డి నర్సారెడ్డి, పెప్సీ & కం.
3. వి. గోవిందరావు యం. ఎ. స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా, మద్రాసు - 58

జనవాణి

(3వ పేజీ కొరవ)

గురించి తెలిసినవారు నెల్లూరుజిల్లా వుంటే వచ్చు అట్టివారు దయచేసి ఆయన జన్మస్థలం, విద్యార్హతలు, ఉద్యోగాలు, ఎక్కడెక్కడ వుద్యోగం చేసింది, సంతానం వగైరా వివరాలు పత్రికాముఖంగా కానీ, లేదా నా చిరునామాకు గానీ తెలుపగోరుతున్నాను. 'కరుణకుమార' జననం 1901 మరణం 1956. ఆయన కథలపై శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం పరిశోధన జరుగుతూంది. ఈ విషయంలో విజ్ఞుల సహకారాన్ని మరీమరీ అర్థిస్తున్నాను.

కొటాల —మధురాంతకం రాజారాం

చిత్తూరుజిల్లా ★

6వ పేజి కొరవ

అందరూ నిష్పోటీగానే ఎన్నికయ్యారు. అధ్యక్షుడుగా శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి: ఉపాధ్యక్షుడుగా శ్రీ పుట్టా బలరామరెడ్డి. శ్రీ వి. ఎస్. రామచంద్రరావు, శ్రీ ఎం. సుందరాచారి, డాక్టర్. పి. మధుసూదనరావు: గ్రంథాలయాధికారిగా శ్రీ వి. వెంకారెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీ ఈశ్వరరావు ఎన్నికయ్యారు. వీరితో పాటు మరొక తొమ్మిదిమంది కార్యవర్గ సభ్యులు కూడా ఏకగ్రీవంగానే ఎన్నికయ్యారు.

కార్యదర్శిత్వానికి శ్రీ దుగ్గిశెట్టి వెంకటరమణయ్య, శ్రీ కాళహస్తి రామనాథం మధ్య 'పోటీ' జరిగింది; రమణయ్యగారికి 61 ఓట్లు, రామనాథంగారికి నాలుగు ఓట్లు వచ్చాయి.

మొత్తంమీద ఈసారి ఎన్నికైన కార్యవర్గం బాగుంది. అందరూ కొత్తవాళ్లు సమర్థులున్నూ.

వర్తమానసమాజం గొడవలు చాలా వున్నాయి. ఐతే ఆ వ్యవహారమంతా యిప్పుడు కోర్టులో వుండిగనుక దాన్ని గూర్చి మేము వ్యాఖ్యానించడం భావ్యం కాదు.

వి. ఆర్. కాలేజి డే

వి. ఆర్. కాలేజి వార్షికోత్సవం (కాలేజీ డే) 31 న కలర్ ఫుల్‌గా, ఈలలు, చప్పట్లు, కేరింతల సందడితో కోలాహలంగా జరిగింది. ఎం. ఎల్. సి. శ్రీ ఎన్. శ్రీరామమూర్తి అధ్యక్షతించిన ఆ సభలో ఎ.ఎస్.పి. శ్రీ దాసరి...రయ్య లముఖ్యప్రసంగం చేశారు.

ఈకాలేజి డేలోని విశేషం- ఆనవాయితీ ప్రకారం ఏ ఫోటో నటుణ్ణో,ఎక్స్ట్రా తారామణినో తీసుకొచ్చి నానాగలభా చేయించుకోకుండా, ఒక గొప్ప క్రీడాకారుణ్ణి ఆహ్వానించి సన్మానించడం. ప్రసిద్ధ ఫుట్‌బాల్ ఆటగాడు శ్రీ కె. అప్పలరాజును ఈ సభలో సన్మానించారు.అప్పలరాజు ఆంధ్రులకు గర్వకారణమైన క్రీడాకారుడు.1964 లో టోక్యోలో జరిగిన ఒలింపిక్స్‌లోమన దేశం తరఫున ఫుట్‌బాల్ టీములో అప్పలరాజు వున్నారు. ఒలింపిక్స్‌లో ఫుట్‌బాల్ టీములోపాల్గొన్న తొలిఆంధ్రుడు అప్పలరాజుగారే. ఆయన్ను కాలేజీడే సందర్భంగా పూర్ణకుంభంతోస్వాగతించారు; ప్రిన్సిపాల్ శ్రీ సి. జానకిరామ్ ఆయన్ను దుశ్శాలువాతో సన్మానించారు. సభను తొలుత విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎం. మధుమోహన్‌రెడ్డి స్వాగతించారు.

చివర్న దాదాపు రెండువందల క్రీడం పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ఎస్. పి. సతీమణి శ్రీమతి ఇందిరా రాములు బహుమతులు పంచిపెట్టారు. అన్ని ఆటలపోటీలు సమర్థవంతంగా నిర్వహించడం కష్టసాధ్యమే. ఫిజికల్ డైరెక్టర్లు శ్రీ దయాకరరెడ్డి, శ్రీ సి. రాధాకృష్ణారెడ్డి, లెక్చరరు శ్రీ ఆనం సుబ్బరామరెడ్డి పోటీలు చాలాటపిగ్గా చక్కగా నిర్వహించి నట్లున్నారు.

గంజాయి మొక్కలు

గంజాయిమొక్కలు నాటడం, పెంచడం నేరమట. ఐతే విరివిగాపెంచుతున్నట్లున్నారు. మొన్న 1వతేది మైపాడులో యాటలచంద్రమౌళి అనే అతనివద్ద బాగా ఏపుగా పెరిగిన గంజాయిమొక్కలు పట్టుకొని, అతన్ని అరెస్టుచేశారట. రాష్ట్ర ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ శ్రీ ఆంజనేయులు, సార్జ్వర్ సి. ఐ. శ్రీ కేశవరావు, ఇందుకూరుపేట ఎస్ ఐ శ్రీజనార్దనరావు ఈ నేరం కనుగొన్నారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు 9672, 9674	950-00
మసూరి	1030-00
ఐ. ఆర్. 20 850 నుండి	900-00
2508	880-00
బంగారం (8గ్రా) సవర	980-00
వెండి (10గ్రా)	20-00

★

విడవలూరు గ్రామ పంచాయితి

టెండరు నోటీసు


నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా విడవలూరు గ్రామపంచాయతి కార్యాలయంలో 1980-81 సంవత్సరమునకు యీ క్రింది వస్తువులు సప్లయి చేయుటకు తే 18-4-80 ది శుక్రవారం మధ్యాహ్నం 4 గంటల వరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండర్దారుల సమక్షములో టెండర్లు తెరువబడును టెండర్లలో పాల్గొనదలచినవారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి రసీదులను టెండర్లు వెంట జతపరచి పంపుకొనవలయును. ధరావత్తుచెల్లించని టెండర్లు అనుమతించబడవు. మిగత వివరములు ఆఫీసుపని చేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ. నెం	వస్తువుల వివరం	ధరావత్తు
1.	1980-81 సం॥నకు లైటింగు సామానులు సప్లయి చేయుట.	రూ. 50/-
2.	1980-81 సం॥నకు స్టేషనరి సామానులు సప్లయి చేయుట.	రూ. 25/-
3.	1980-81 సం॥నకు ప్రజారోగ్య సిబ్బందికి పాదరక్షలు, యూనిఫారం సప్లయిచేయుట	రూ. 25/-
4.	1980-81 సం॥నకు ప్రజారోగ్య సిబ్బందికి సంబంధించిన పరికరములు ఫినాయిల్ బ్లీచింగ్ మరియు సున్నం సప్లయిచేయుట.	రూ. 25/-
5.	1980-81 సం॥నకు కావలసిన ఎలక్ట్రికల్‌సామానులు (ఆథరైజ్డ్ డీలర్లనుండి) సప్లయిచేయుట	రూ. 50/-

పి. రాధాకృష్ణమూర్తి, బి. ఏ,

కార్యనిర్వహణాధికారి,

విడవలూరు గ్రామపంచాయితి - నెల్లూరు జిల్లా.



SALES & SERVICE

BABU ELECTRONICS

KAPU STREET, NELLORE-Phone: 1212

గమనిక

డాక్టరు సి. ముద్దు కృష్ణారెడ్డి F. R. C. S., F. I. C. S. F. I. C. A., F. R. S. H. మద్రాసు, ఏప్రెలు 6వ తేదీ నుండి 10 వ తేదీ వరకు వూరులో వుండరని గమనించవలసినది.

Prestige ప్రెస్టీజ్

ప్రెషర్ కుక్కర్లు



సేల్స్ అండ్ సర్వీస్

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు

ఫోన్ 1212

'ఆల్విన్ రెఫ్రిజిరేటర్లు

ALLWYN

India's only refrigerator with ROLL BOND Freezer.



Available in 7 sizes

ALLWYN

India's largest-selling refrigerator

SALES & SERVICE

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి - నెల్లూరు

ఫోన్ : 1212

—యాలం ప్రకటన—

నెల్లూరు అఫిషియల్ రిసీవరు కోర్టులో నెల్లూరు సబ్‌కోర్టు ఐ. పి. నెం. 24/74 ధూపాలం వెంకటక్రిష్ణయ్య తండ్రి వెంకటచలపతి, వెంకటగిరి. —ఇన్సాల్వెంటు

పై ఇన్సాల్వెంటుకు నెల్లూరు జిల్లా, వెంకటగిరిటౌనులో వుండే 7 అంకణముల పెంకుటిల్లు, వరండా మరియు ఖాళీస్థలము ఈ ఆఫీసులో తే 21-4-80 దిన పగలు 2 గంటలకు నావల బహిరంగముగా వేలం వేయబడును. పాటదారులు ఇతర వివరాలు ఆఫీసు పనివేళలలో చూసుకొనవచ్చును.

—డి. చలపతిరావు

అఫిషియల్ రిసీవరు, నెల్లూరు.

శివారెడ్డి పద్యాలు

ఆంధ్రరాష్ట్ర ప్రగతి

మర్రి తాను ముఖ్యమంత్రి పదవ్యోగాన్ని
స్వీకరించినాక నాకుదెలుకు
ఆంధ్ర యెంతగానో అభివృద్ధిచెందింది,
కారణంపే రెండు కళ్ళులేవ।

హరిజనులకు, గిరిజనులకు
నిరుపేదలకెల్ల దేవ్వు నిజముకోరాన్ను
కురిపించె కనకవర్షము
కరువాస్తెమొన్న, మనసుకాదినవెన్నా।

అడుగుముందుకేస్తె, అభ్యున్నతికివస్తె,
వచ్చగుంపెదూరి పాదుకళ్ళ
వొచ్చుకోవు, యిరొక పులలాటం చెర్లాటం
కాకపోతె యీర్ష్య కడుపుమంట।

పట్టుబట్టి ఎట్నో పైకిలంపిస్తారు
పదవుకొచ్చినాక, పద్దినాలు
అయ్యేకాకమునుపె దొయ్యాలనంటారు
వంకబెట్టి, మంచి వంటబట్టు।

అర్ధువుల్లలేస్తె, ఆర్భాటములుజేస్తె
వార్త పత్రికల్లో వరసబెట్టి
ఏదొయేదొవ్రాస్తె ఎవరండి నమ్మేది
యీదినాల్లొ, మనసుదాద అంతె।

ముక్కుడు సూటిగదోతె
చిక్కుల పరిపాటి మర్రి చెన్నారెడ్డి।
ఎక్కడ యింతే వాటిని
లెక్క జెయడు, కించపడదు
లీడరుమెవడూ।

ఎంజి

కవిని ఏటొకొస్త కనిపెట్టిపోయినట్టె
మూడు మైరుజేసె ముక్తసరిగ
ఎక్కువేస్తె యింటి చిక్కు దొంగలపోరు
మానెజర్ల దొర్ల మాటవినరు।

ఎంతకాలమైంతొ ఏనాదుబుట్టామొ
గ్రాంటులన్ను, పీడకదగకంది
పూరగొట్టకంది పదిండి, కొన్నాళ్ళు,
బొగ్గువొగ్గు వాట్ని బ్రదకనీంది।

వంకరెంత? పిండి జలపాలకట్టెంత?
కాగితాలు దస్త ఖరీదెంత?
కర్చి, ఓటిలెంత? కొంపకు అద్దెంత?
అఫీసర్ల తీరు యైద్యవేరు।

కోట్లకొండిరబ్బు కొల్ల బెట్టేస్తుంది
దొరతనమ్మో, మమ్మ గొరగతుంది
ఎంటికోతబెట్టి, ఎంతొద్దిపిమొద్ది
ముష్టిరీంతొ, కొంప మునిగిపోద్దా?

కామాక్షి కల్యాణం

(మద్రాసు)

షద్దినాల ముందె పంపారు శుభలేఖ
అందుకున్న కళ్ళకద్దుకున్న
ఆయె షష్టిపూర్తి, అమ్మాయి కామాక్షి।
పెడకెళ్ళడంల గూడువిడిచి।

ఎక్కడ మద్రాస్‌పట్నము
యెక్కడ నెల్లూరుసీమ ఎన్నామడలో
యిక్కడకు, బ్రహ్మదేవుడు
లెక్కలీల కవికి, ఎంత లెట్టమతంరా। ★

మా భూమి

(1 వ పేజి తరువాయి)

య్యకు ఆ అనుభవంతోపాటు అద్భుతమైన దృక్పథంకూడా ఏర్పడింది. అది వల్లివారా వరణంలోవుంచేకల్గదు. పారిశ్రామిక నాగరికతలోనే ఆ విప్లవదావణీలాలు అంకురిస్తాయి. అందుకే రామయ్యను నగరానికి తీసుకెళ్ళారు దర్శకుడు.

జమీందార్ల దుష్టపాలనక్రింద నలిగిపోయిన తెలంగాణ గ్రామాన్ని అత్యంత సహజంగా చిత్రీకరించడంలో దర్శకుడు నూటికి నూరుపాళ్ళు సఫలీకృతుడయ్యాడు. పేదప్రజలజీవితాలను దోచుకోవడమన్నది జమీందార్లు, వారితాబేదార్లకు ఒకదైనిక చర్యఅయిపోతుంది. వాళ్లకది ఎంత అలవాటో, అకష్టాలుభరించడం పేదలకు అంత సహజమైపోతుంది. అరికారు ఉంకాం దాహానికి యువతులను బలిచేయడం, తమ విందుల వినోదాలకు పేదల అన్నం కొల్లగొట్టడం-ఇవన్నీ జమీందార్లకు మామూలు విషయాలు. గ్రామస్థులు చెమటోడ్చి పండించిన ఫలితాన్ని నిర్దాక్షిణ్యంగా దోచుకోవడం, ఎదురుతిరిగినవార్ని కిరాతకంగా హింసించడం వారి పాలనావిధానం. ఈ సన్నివేశాలను దర్శకుడు చాలా సహజంగాను, గుండెలను తాకేట్లుగాను చిత్రీకరించాడు. ఇందులో దర్శకుడు ఏమాత్రం నిగ్రహం కోల్పోయినా చిత్రం మెలోడ్రామా అన్పిస్తుంది. తెలంగాణ ప్రజలపట్ల, వారిపోరాటంపట్ల దర్శకుడికి ఎంతో సానుభూతి వున్నా, దాన్ని విపరీతంగా చూపి, సహజత్వానికి భిన్నంగా చిత్రీకరించక పోవడంలోనే చిత్తశుద్ధి వ్యక్తమవుతుంది.

చిత్రం చివరిసన్నివేశాల్లో డాక్యుమెంటరీ ధోరణిలో నడుస్తుంది. ఐతే అది తప్పుదిసరి. సమకాలీన రాజకీయచరిత్రను చిత్రీకరించేప్పుడు అది డాక్యుమెంటరీలాగా తోచటమేప్పుడు (ఉదా: కాలి 'ఉద మారత'). ఐతే ఇందులో ఆ డాక్యుమెంటరీవంటిసన్నివేశాలనుకూడా చక్కగా రక్తిగట్టించగల్గారు దర్శకుడు.

రామయ్య కూలిపనిలో హూ ర్యా పేట చేరడం, అక్కడ కేక్ ధార్మిక కామకలాపం వగైరా సన్నివేశాలు చిత్రానికి అనవసరం. ఆ అనుభవం లేకపోయినంతమాత్రాన రామయ్య వ్యక్తిత్వంలో పరిపూర్ణత ఏర్పడకపోదు. హైదరాబాదునగరంలో కార్మిక నాయకులితో సంభాషించే ఘట్టాలుకూడా అనవసరంగా పొడిగించబడ్డాయి. ఉత్పత్తి, శ్రమశక్తి, యజమానుల లాభ దువగైరాలమీద పెద్ద వుపన్యాసం నడుస్తుంది: అదీ అనవసరమే.

రామయ్య ఒక విప్లవకారుడుగా సిరిపురం తిరిగివచ్చినతర్వాత చిత్రం ఉద్రిక్తస్థాయిలో నడుస్తుంది. సంభాషణలు, సంఘటనలు లేకపోయినా, ప్రతిసన్నివేశమూ రక్తిగట్టింది. తెలంగాణాప్రజల సాయుధ పోరాటం యథాతథంగా ప్రతిబింబించ గలిగారు దర్శకుడు. రజాకార్లతోను, హైదరాబాద్ స్టేట్ పోలీసులతోనూ సాయుధప్రజాదళాలు జరిపినపోరాటానికి ఈ చిత్రం ఒక చక్కని నమూనా చెప్పవచ్చు. దర్శకుడు అత్యంత ప్రతిభతో ఈ సన్నివేశాలను చిత్రీకరించాడు.

మాటలు తెలంగాణా ప్రాంతీయభాషలో నడిచాయి ఐతే అక్కడక్కడా ఆ గాడి తప్పడంకూడా జరిగింది. ఉదాహరణకు కార్మికనాయకుడు మక్బల్ అచ్చం కృష్ణాజిల్లా యాసతో మాట్లాడుతాడు.

ఐతే మొత్తంమీద సంభాషణల రచన బాగుంది. అనవసరమైన నాటకీయతకు పోకుండా, సహజత్వం కాపాడుతూ రచన సాగింది.

తెలంగాణా వాతావరణాన్ని సృష్టించడంలో దర్శకుడు కృతకృత్యులయ్యారు. తెలంగాణా జానపదగేయాలను సన్నివేశాలు సహజంగా చిత్రీకరించారు. 'పల్లెటూరి పిల్లవాడా, పసులగాచే చిన్నవాడా' అనేపాట హృదయాన్ని కదిలించేస్తుంది. అట్లాగే గద్దర్ పాట- రక్తాన్ని ఉడికించేస్తుంది. వింజమూరి సీతాదేవి సంగీతం, గౌతమ్ ఘోష్ నేపథ్య సంగీతం చిత్రానికి బాగా బలమిచ్చాయి.

ఫోటోగ్రఫీ అద్భుతంగావుంది. ప్రతిసన్నివేశమూ అంత వాస్తవికంగా రూపొందిందంటే, అందుకు ఫోటోగ్రఫీ కూడా దోహదమిచ్చింది, రూపశిల్పి కుమార్ మేకప్ పాత్రోచితంగా వుంది.

ఇందులో 'నటుల'ంటూలేరు. ఒక్క కాకరాలతప్ప అందరూకొత్తవాళ్ళే. అందరూనటిస్తున్నామనేస్పృహలేకుండాఎంతో సహజంగావున్నారు. రామయ్యగా సాయిచంద్, జమీందారుగాఎం.బి.కె.వి.ప్రసాదరావు, చంద్రిగా హంస....ఇట్లా అందర్నీ పేరు పేరునా పేర్కొనాలి.

చరిత్రను యథాతథంగా చిత్రీకరిస్తే అది చారిత్రక చిత్రమవుతుంది. చరిత్రను ఒక ఆశయనిబద్ధతతో, చైతన్యస్ఫూర్తితో సామాజిక స్పృహతో నిర్మిస్తే అది విప్లవాత్మక చిత్రమవుతుంది. 'మా భూమి' విప్లవాత్మక ధోరణిలో నిర్మించిన చిత్రం. తెలుగులో ఇది తొలిప్రయత్నం. అందుకు దర్శకుడు గౌతమ్ ఘోష్‌ను, నిర్మాతలు బి. నర్సింగరావు, జి రవీంద్రనాథ్‌గార్లను అభినందించాలి.

—గోపి

★



శ్రద్ధాంజలి

మా అభివృద్ధి కారకుడు

మా మేలు కోరిన పూజ్యమూర్తి, మాకు మార్గదర్శి

కాకుటూరు భాస్కరరెడ్డిగారు

పరమపదించి 6-4-80 తేదికి రెండు సంవత్సరాలు గడచింది.

ద్వితీయ వర్ధంతి

సందర్భంలో వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

—కుటుంబ సభ్యులు

శ్రీ ఉమా టింబర్ ట్రేడర్సు
నెల్లూరు.

మహల్ ఏజన్సీస్
నెల్లూరు.

శ్రీ ఉమా భాస్కర్ ఫిలింస్
మద్రాసు.

ఏ. సి. విహార్
నెల్లూరు.

సునీతా యిండస్ట్రీస్
నెల్లూరు.

అనురాగ్ ఎంటర్ ప్రైజెస్
నెల్లూరు.

హోటల్ అనురాగ్
నెల్లూరు.

బిన్ని ఇంటర్నేషనల్
మద్రాసు.

రాజా క్లినిక్
నెల్లూరు.

'శంకరాభరణం' రహస్యమేమిటి?

ఇది కొత్త చిక్కు ప్రశ్నే. ఈనాడు ఆంధ్రదేశం 'శంకరాభరణా'నికి కనక వర్షం కురిపిస్తూంది; దర్శకుడు విశ్వనాథ్‌కు బ్రహ్మరథం పడ్తూంది. నిజానికి 'శంకరాభరణం' ఇంత విజయవంతమవుతుందనిగానీ, ఇంతగా సాధారణ జనాదరణకు పాత్రంకాగలదనిగానీ ఎవరూ ఊహించలేదు. కడకు చిత్రం విడుదలయ్యేనాటిదాకా పరిశ్రమలో ఎవరికీ ఈ చిత్రం మీద గొప్ప ఆశలులేవు. కానీ చిత్రం విడుదలైన తర్వాత ఆంధ్రదేశం నుంచి వచ్చిన వార్తలు వింటుంటే పరిశ్రమ సంభ్రమాశ్చర్యాలలో మునిగితేలింది.

ఇంతకూ 'శంకరాభరణం' విజయానికి మూలకారణమేమిటి? ఇంతవరకెవరూ ఈ విషయంగూర్చి ఆలోచించలేదు. అంతే కాదు; అసలు 'శంకరాభరణం' లోని బాగోగులు, మంచిచెడులను గూర్చికూడా విశ్లేషణాత్మకంగా, నిశితంగా బేరీజువేసినవారు చాలాకొద్దిమంది. పత్రికలు ఎప్పటిమాదిరే ఇందులో ఘోరంగా విఫలమయ్యాయి. ఒక్క 'జమీన్‌రైతు' తప్ప. ఏ పత్రికా 'శంకరాభరణం' గూర్చి సమగ్రంగా సమీక్షించ లేదన్నది స్వోత్కర్షలో చెప్తున్న మాటకాదు. కడకు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో ఎంతో మంచి సమీక్షలురాసే పి. ఎస్ రావుకూడా 'శంకరాభరణం' గూర్చి కవితాధోరణిలో రాశాడేతప్ప, స్థిమితంగా సమీక్షించలేకపోయారు. 'స్వాతి'లో రాచకొండ విశ్వనాథశాస్త్రిగారు ఒక సమీక్ష రాశారు. అందులో చిత్రంలోని మంచితోపాటు కొన్ని లోపాలనుకూడా ఉదహరించారుకానీ, లోతుకువెళ్ళి, మూలాలుతాకి బాగోగులు నిర్ణయించలేకపోయారు. 'ఆంధ్రజ్యోతి'లో రంగనాయకమ్మగారు కొంతవరకు అటువంటి విమర్శ చేయగల్గారు. పోతే 'అరుణతార'లో వేనరాజు 'శంకరాభరణం'గూర్చి చాలా మౌలికమైన చర్చచేశాడు; చారిత్రక సామాజిక దృష్టితో విమర్శించాడు. 'జమీన్‌రైతు'లో 'గోపి' చేసిన విమర్శ తర్వాత చెప్పుకోదగినవి ఇవి.

ఐతే ఇంతకూ 'శంకరాభరణం'లో జనాన్ని ఆకట్టుకున్నదేమిటి? ఎందువల్ల ఈచిత్రం ఆంధ్రదేశంలో విజయఢంకా మ్రోగించగల్గింది- అన్నదింతదాకా ఎవరూ ఆలోచించలేదు. పైగా దీనికి ఒక మలయాళ చిత్రం (పేరు 'రాగం తానం పల్లవి' అనుకొంటాను) మాతృక అని; అది ఘోరంగా విఫలమైన చిత్రమని ఒక మిత్రుడన్నారు. అది విఫలం కావడమేమిటి? ఇది విజయవంతం కావడమేమిటి?

సినిమా

ఇక్కడొక మాటచెప్పాలి. 'శంకరాభరణం' విజయంతో ఆంధ్రదేశం శాస్త్రీయ కర్నాటక సంగీతంపట్ల విపరీతమైన అభిమానం కల్గినవారని ఋజువైందనుకోవడం కేవలం భ్రమ. ఎందువల్లనంటే 'శంకరాభరణం' లో వినిపించింది శాస్త్రీయ ముసుగు తొడుక్కున్న కర్ణీ సినిమా సంగీతమేకానీ, అది నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన కర్ణాటక సంగీతంకాదు. పోనీ ఆ కర్ణీ సంగీతమైనా జనాన్ని ఆకట్టుకున్నదా అంటే. మంజుభార్గవి నృత్యాలే లేకపోతేను; పాటకంటే నృత్యాలకే ప్రాముఖ్యం ఇచ్చి వుండకపోతేను, ఒక్కొక్క సందర్భంలో సంగీతకచేరీని మరచిపోయి నృత్యంలోనే ప్రేక్షకులు లీనమయ్యేట్లు దర్శకుడు చేయకుండా పోయివుంటేను- అప్పుడు తెలిసివుండేది ఈ 'శాస్త్రీయ సంగీతం' పస.

పోతే, అన్నవరం దేవాలయంలోని 'రెండు ప్రేమాయణం' వల్ల చిత్రం విజయవంతమైందనుకోవడం ఆ చిత్రాన్నే అవమానించడం. విందు భోజనమంతా సుష్టుగా ఆరగించి. 'పచ్చడి చూశారా, బ్రహ్మాండంగా వుందండీ' అన్నట్టుంటుందిది.

ఐతే ఇంతకూ ఏమిటి 'శంకరాభరణం' గొప్పతనం-అంటే, నిజానికి ఏమీలేదు. ఆ కథలో బలంలేదు; పాత్ర చిత్రణలో సమగ్రతలేదు; అవగాహనలో సంపూర్ణతా లేదు. కథలో చాలా లోపాలున్నాయి. అవి ఎంత బలహీనమైనవంటే, హత్యచేసింది కూతురైతే తల్లికి శిక్ష పడ్తుంది. కూతురికి శిక్ష పడవచ్చు, పడకపోవచ్చు: అది వేరే విషయం. కానీ నిందితురాలు కాని తల్లికి శిక్ష పడడమేమిటి? ఎక్కడి న్యాయస్థానం ఇది? ఇట్లాంటి లోపాలనేకం.

ఐతే ఇటువంటి లోపాలన్నిట్నీ మరుగునపడవేసే కొత్తదనం ఉంది చిత్రంలో; అది జనాన్ని పట్టుకొనగల్గింది. తెలుగు సినిమాకు కొత్తదైన ఒక వాతావరణం వుంది. అది తెలుగు దేశానికి సన్నిహితమైంది కావడంవల్ల చిత్రాన్ని జనం ఆదరిస్తున్నారు. 'శంకరాభరణా'న్ని విరగబడి చూచే వాళ్ళందరూ రేపు ఒక శంకరశాస్త్రి వాళ్ళూరు వచ్చి శంకరాభరణ రాగంలో కచేరిచేస్తే చెవులు కోసుకొని వినబోరు; 'బోరు' అనకపోరు. కానీ చిత్రంలో అదొక కొత్తదనమైంది.

ఒకే ఫార్ములా ఎల్లకాలం చెల్లిపోదు. మార్పుకావాలి. 'శంకరాభరణం' కొత్త ఫార్ములా చిత్రం. లోగడ 'ముత్యాల ముగ్గు'కూడా అంతే. పైగా ఇందులో సన్నివేశ చిత్రీకరణ జనాన్ని ఆకట్టుకొన్నది. శంకరశాస్త్రిద్వారా బ్రాహ్మణ్యపు పెద్దరికాన్ని తెరమీదికి ప్రవేశపెట్టి కొత్తదనం చూపగల్గాడు దర్శకుడు. పెళ్ళిచూపులలో, తులసితో సంభాషించడంలో, కచేరీల్లో -అన్నిటా శంకరశాస్త్రిని ఒక విపరీత మనస్తత్వం కల్గిన వ్యక్తిగా చిత్రీకరించడం కొత్తగా తోచింది ప్రేక్షకులకు. అట్లాగే మంజుభార్గవికి మాటాపలుకూ లేకుండా చేయడం- అవసరమైనచోటకూడా బలవంతంగా నోరుమూయించినట్లున్నా, అది జనానికి కొత్తదనమనిపించింది.

—కొరప 11వ పేజీలో

తెలుగులో తొలి విప్లవాత్మక చిత్రం మా భూమి

తెలుగులో తొలి విప్లవాత్మక చిత్రం 'మా భూమి'. మనకు సాంఘిక పౌరాణిక జానపదాది చిత్రాలైతే వున్నాయి కానీ, విప్లవాత్మక చిత్రాలన్నవి ఇంతవరకు రాలేదు. ఆంధ్రదేశ చరిత్రలోని ఒకానొక ముఖ్యఘట్టాన్ని తీసుకొని, దాన్ని చారిత్రక దృష్టినుండి పైదొలంగకుండానేకాక, సహజత్వాన్ని చెడకుండానే, గొప్ప చిత్తశుద్ధితో, విప్లవాత్మకమైన అవగాహనతో నిర్మించిన చిత్రం 'మా భూమి'. కల్పితగాథను, ఊహాచిత్రాన్ని రక్తిగట్టించడం సులభం. కానీ యథార్థ సంఘటనను చారిత్రకావగాహనతో నిర్మిస్తే, అందులో నాటకీయత చాలాకొద్దిగా వుంటుంది కాబట్టి, మలుపుగా రక్తికట్టలేదు. తెలిసితెలిసీ ఈ ముళ్ళబాటనే ఎన్నుకున్నారు 'మా భూమి' నిర్మాతలు.

1940 నాటి తెలంగాణా ప్రజాపోరాటం 'మాభూమి' ఇతివృత్తం. ఈ చారిత్రక వాతావరణాన్ని నేపథ్యంగామాత్రమే వుపయోగించుకొన్న చిత్రంకాదిది. (తెలుగులో అట్లాంటి చిత్రంరాకపోలేదు. దాదాపు ఇరవయ్యేళ్ళక్రితం అగ్గయ్య నిర్మించిన 'పదండి ముందుకు' ఆంధ్ర దేశంలో స్వాతంత్ర్యోద్యమాన్ని చిత్రీకరిస్తుంది. ఐతే అందులో కథకు ఆచారిత్రక పట్టం ఒక నేపథ్యం మాత్రమే.) దీనికి తెలంగాణా పోరాటం నేపథ్యంకాదు, ఇతివృత్తం.

నిజాంశాబేదార్ల దౌష్ట్యపాలన, దురాగతాలకు విసిగిపోయిన రామయ్య అనే యువకుడు ఊరువదలి నగరంచేర్తాడు. అక్కడ అతనికి ఎన్నో అనుభవాలు ఎదురవుతాయి. కడపటికి రామయ్య ఒక ఫ్యాక్టరీలో కార్మికుడవుతాడు. అక్కడ మఖ్దూమ్ అనే కార్మికనాయకుడివల్ల ప్రభావితుడై, ప్రగతిశీలభావాలుకల్గిన కార్మికుడై, తిరిగి తనగ్రామానికి వచ్చి, జమీందారు మీద అప్పటికే తిరగబడిన గ్రామస్తులకు నాయకత్వం వహించి, పోరాటాన్ని పకడ్బందీగా నడిపిస్తాడు; విజయం సాధిస్తాడు. తరతరాలుగా జమీందార్ల అక్రమాక్రమణలో వుండిన తమ భూమిని తామే స్వాధీనం చేసుకొని, అందరూ న్యాయసమ్మతంగా పంచుకుంటారు. ఇంతలో హైదరాబాదు

చిత్ర సమీక్ష

రాష్ట్రం భారతరిపబ్లిక్‌లో కలిసిపోతుంది. అప్పటివరకు నవాబు టోపీ కోటు వగైరాలు ధరించిన జమీందారు వెంటనే స్టైలు మార్చి, గాంధీటోపీ, ఖద్దరు లాల్చీ ధోవతులతో ప్రత్యక్షమవుతాడు. ఎన్నోళ్ళ సాయుధపోరాటంలో సంపాదించుకున్న భూమి స్వతంత్ర భారతదేశంలో తిరిగి జమీందారు హస్తగతమవుతుంది. ఇక ఈ పోరాటానికి అంతంలేదు. రామయ్యవంటి విప్లవకారులెందరో ఆ పోరాటంలో ఆహుతైపోయినా, ఆ పోరాటం నిరంతరం కొనసాగుతూనేవుంది.

ఈ యథార్థ చారిత్రక సంఘటనను దర్శకుడు గౌతమ్‌ఘోష్ జైతన్యవంతమైన దృక్పథంతో, అవగాహనతో చిత్రీకరించాడు. సిరిపురం గ్రామస్థుల తిరుగుబాటువేరు; నగరంనుంచి తిరిగివచ్చిన రామయ్య విప్లవం వేరు. వాళ్ళు జమీందార్లతో విసిగి వేసారి తిరగబడ్డారు. రామ

—కొరవ 8వ పేజీలో

గౌతమి రెస్టారెంట్

హోటల్ సింహపురి

రైల్వే స్టేషన్ రోడ్ — నెల్లూరు

★ రుచి, శుచిగల శాకాహార వంటకాలు!
★ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆదరణ పూర్వకమైన వడ్డన!
★ సాయంత్రం పూట ఉత్తర భారతదేశ వంటకాలు ప్రత్యేకం!
★ సేదతీర్చే చల్లని పానీయాలు లస్సీ, డాన్‌ప్రకాష్ఐస్‌క్రీం, వగైరాలు
★ సాయంత్రం 6 మంచి రాత్రి 10 వరకు లాన్ సర్వింగ్
★ త్వరలోనే "డ్రైవ్ ఇన్ సర్వీస్"!
★ అన్ని శుభకార్యాలకు వంట, వడ్డనల స్వీకారం!
★ ఇన్ని వున్నా ధరలు మాత్రం స్వల్పం!

బంధుమిత్ర సమేతంగా రండి- మీకు సంతృప్తిని కల్గిస్తాం!



టింకూ లాంటి బాబు మీకూ వుంటే రీగల్ కావలసిందేమరి!

ఇండియాలో అత్యధిక శక్తిగల డిటర్జెంట్ బట్టల సబ్బు.



అనుభవమైన
పనితనముతో
నాణ్యత-మన్నికగల
రబ్బరు స్టాంపులు
రివాల్వింగ్ డేటర్లు
లక్కా సీళ్ళు వగైరాలకు
అరుణ రబ్బరు స్టాంపు వర్క్సు
(శ్రీ ఆంజనేయస్వామి గుడి వద్ద)
రాయాజీవీధి, నెల్లూరు-1

కోడిపిల్లలు అమ్మబడును

8 వారముల వయస్సుగల్గినపావర్ప్
ఫారము 600 కోడిపిల్లలు
అమ్మకమునకు సిద్ధముగావున్నవి.
- వివరములకు -
ఎస్. రాజారావు,
ప్రసాద్ థియేటరు ప్రక్కన
కొడవలూరు ఫోను: 1561 పి. పి.

కావలి సబ్ కోర్టులో
E. P. 11/79 O. S. 9/76

శెట్టిపల్లి నారయ్య -డి.హెచ్.ఆర్.
అంబటి పుల్లయ్య, అంబటి వెంకట రమణయ్య -జె.డి.ఆర్ లు

యీ నెంబరు జె. డి. ఆర్.లు బాలూకు క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టులో తే 26-4-80 దిన పగలు 10 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

షెడ్యూలు :- నెల్లూరు రి॥ డి॥ యిలాకా కోవూరు స॥ రి॥ లో చేరిన కోవూరు తాలూకా గంధవరం గ్రామంలో ప్రతివాదులకు హక్కు అనుభవంగల మాగాణి వివరం.

1. పట్టా నెం 297 రు సర్వే నెం. 64/బి రు యె 3.15 ట్లలో యె 1.17 ట్లకు హద్దులు:- తూ॥ కాలువ ద॥ పీసం ఆదిశేషయ్య భూమి, ప॥ కాలువ, ఉ॥కాలువ.

వాది క్రయం 8000/-
అమీనా క్రయం 11700/-

2. - డిటో - గ్రామంలో పట్టా నెం. 268 రు సర్వే నెం. 72 రు యె 2.60 ట్లలో యె 0.88 ట్లకు హద్దులు:- తూ॥ మారెళ్ళ గంగమ్మ భూమి, ద॥ గడ్డె మద్దయ్య భూమి, ప॥ కాలువ ఉ॥ కాలువ.

వాది క్రయం 3000/-
అమీనా క్రయం 4800/-

3. - డిటో - గ్రామంలో పట్టా నెం. 118 రు సర్వే నెం. 70-ఎ యె 2.18 ట్లు పూర్తి విస్తీర్ణం, పట్టా నెం. 118 రు సర్వే నెం. 75-ఎ యె 0.34 ట్లు పూర్తి విస్తీర్ణం : మొత్తం : యె 2.52 ట్లు,

వాది క్రయం 12000/-
అమీనా క్రయం 25200/-

షా: యీ ఆస్తి తాలూకుల దిన్నె మల్లి పప్పన్ కో - ఆపరేటివ్ సొసైటి వారికి రాకట్టు పెట్టబడిన రూ. 2000/- లకు లోబడి పాడుకొనవలయును.

-వై. జానకిరామయ్య,
డి. హెచ్. ఆర్. అడ్వకేటు.

INTRODUCING
B P T.
GLAZED TILES.
Available
at lowest rate
Plywoods &
Sun Gloss etc.
A. VENKATESWARLU
& SONS,
TRUNK ROAD,
NELLORE.

సభలు

[లేవపేజి కొరవ]

చేయుదం విశేషం.

31 తేదీ ఉదయం ఆం. ప్ర. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. మాధవరావుగారు సదస్సును ప్రారంభించారు. రాజ్యాంగంలో ఇంతదాకా జరిగిన అనేకానేక సవరణలను గూర్చి వివరిస్తూ, రాజ్యాంగం ప్రధానంగా ప్రజల జీవితావసరాలకు అనుగుణంగా వుండాలని, సామాజిక, ప్రయోజనాన్ని దృష్టిలో వుంచుకొని అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించాలని ఆయనన్నారు.

సభను అధ్యక్షించిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాధికారం ప్రజల చేతుల్లో వుంటుంది గనుక, వారి శ్రేయస్సుదృష్ట్యా రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం, సవరించుకోవడం జరగాలన్నారు. మన ఓటర్లలో ఇంకా రాజకీయచైతన్యం రాలేదుకాబట్టి-ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ అన్నది ఇప్పట్లోమంచిదికాదని; అది కులతత్వాన్ని పెంపొందించగలదని అన్నారు. పార్టీ ఫిరాయింపులను నివారించలేకపోవడం మన ప్రజాస్వామ్యానికి పట్టినపీడ అన్నారాయన.

మర్నాడు 31 తేదీ ముగింపు సభను శ్రీ ఆర్. ఎల్. రెడ్డి అధ్యక్షించారు. మద్రాసు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి. రమాప్రసాదరావు ప్రసంగించారు. రాజ్యాంగాన్ని సవరించే హక్కు పార్లమెంటుకు పరిపూర్ణంగా వుందని; దాన్నెవరూ తొలగించలేరని ఆయనన్నారు.

ఈ సదస్సులో దాదాపు 50 మంది పాల్గొన్నారు. అందులో కాలేజి లెక్చరర్లు ప్రొఫెసర్లు, కొందరు న్యాయవాదులుకూడా వున్నారు. వారిలో ప్రముఖులు డాక్టర్ పి. కోటేశ్వరరావు, డాక్టర్ కె. ఆర్. ఆచార్య, ప్రొఫెసర్ టి. యస్. రామారావు, డాక్టర్ కె. పి. కృష్ణశెట్టి, శ్రీ వి. సుంకరం, శ్రీ ఎం.ఎస్. సేతు, శ్రీ ఎ. పీరన్న. చర్చలన్నీ మంచిస్థాయిలో జరిగాయి.

తొలుత ప్రిన్సిపాల్ శ్రీ వి. మాధవరావు స్వాగతించగా, చివర్న లెక్చరర్ శ్రీ ఏ. సి. సుబ్బరాయుడు వందనాలు చెల్లించారు.

వి. ఆర్. కాలేజి సదస్సు

రచ్చలు, రావిళ్ళకు తప్ప ఇంకెందుకూ కొరగాని వి. ఆర్. కాలేజిలోకూడా విద్యా విషయకమైన కార్యక్రమాలు జరుగుతాయంటే నమ్మడం కొంచం కష్టమే కాని, మొన్న 30 తేదీ అటువంటి కార్యక్రమం ఒకటి జరిగినమాట మాత్రం వాస్తవం.

'కాలేజి హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం' క్రింద మొన్న 30 తేదీ ఉదయం, కామర్సు శాఖీయులు 'ఎక్స్‌టెన్షన్ లెక్చర్సు' నిర్వహించారు. ఈ సదస్సును ప్రిన్సిపాల్ శ్రీ సి. జానకిరాం అధ్యక్షించారు.

సదస్సులో ప్రధానోపన్యాసం నిప్పో డిప్యూటీమేనేజింగ్ డైరక్టరు పై. కవాగుచి. జపాన్‌లో పారిశ్రామికాభివృద్ధి గురించి ఆయన మాట్లాడారు. అమెరికాలో ప్రతి రెండోయింట్లో జపాన్ విద్యుత్ పరికరాలు వున్నాయని కవాగుచి అన్నారు. అంతర్జాతీయ రంగంలోనే ఇప్పుడు పారిశ్రామికంగా జపాన్ ముందువరుసలో నిలబడి వున్నదని ఆయన చెప్పారు. ఇంత పారిశ్రామికాభివృద్ధి-అదీ రెండవ ప్రపంచ యుద్ధం సృష్టించినసర్వనాశనంనుండి కోలుకుని - సాధించడం ఒక్క జపాన్‌కే చెల్లిందని, నిరంతర శ్రమ, పట్టుదల, దృఢదీక్షలతోకూడిన కృషివల్లనే ఈ అభివృద్ధి సాధ్యమైందని ఆయనఅన్నారు.

నిప్పోకేచెందిన కిటోవా మాట్లాడుతూ జపాన్ దేశంలో ఉత్పాదకవ్యయం సాధ్యమైనంతగా తగ్గించడానికి ప్రయత్నిస్తారని, అందువల్లనే తమ యంత్రసామగ్రిధరలు స్వల్పంగా వుంటాయని అన్నారు. తమ దేశంలో వస్తువు నాణ్యతకే తొలి ప్రాధాన్యం అన్నారాయన.

నిప్పో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు శ్రీ వై కృష్ణమూర్తి ఉద్యోగావకాశాల గురించి మాట్లాడారు. సేవారంగంలో ఉపాధికల్పన చేయగల స్థాయికి దేశం అభివృద్ధి చెందలేదని, వ్యవసాయరంగంలో ఇక కొత్తగా ఉపాధి దొరకడం అసాధ్యమని చెప్తూ, ఇక ఉద్యోగావకాశాలకు పారిశ్రామిక రంగమే శరణ్యమన్నారు. పరిశ్రమలు అభివృద్ధి చెందందే నిరుద్యోగం తొలగిపోదని కృష్ణమూర్తిగారు చెప్పారు.

కామర్సు శాఖ అధిపతి డాక్టర్ డి. గోపాలకృష్ణమూర్తి కూడా మాట్లాడారు.

సదస్సును తొలుత శ్రీ రాజగోపాల్ స్వాగతించారు, చివర్న శ్రీ రామశేషారెడ్డి వందనాలు చెప్పారు.

ఫిల్మ్‌సొసైటీల రాష్ట్రస్థాయి సదస్సు

తెలుగు సినిమా పహారాలో ఫిల్మ్‌సొసైటీలు ఒయాసిస్సులు. రాష్ట్రంలో ఇట్లాంటి ఒయాసిస్సులు 23 వున్నాయి. సత్యజిత్‌రే, మృణాల్‌సేన్ తదితరుల చలనచిత్రాలపట్ల విద్యావంతుల్లో సదవగాహన, సదభిరుచి కల్గుతున్నదంటే, అది ఈఫిల్మ్ సొసైటీల పుణ్యమే; విజయవాడ, హైద్రాబాద్, నెల్లూరు, విశాఖ తదితరప్రాంతాల్లో ఫిల్మ్ సొసైటీలు ఉత్సాహవంతంగా పని చేస్తూ సంచలనం కల్గిస్తున్నాయి; ముఖ్యంగా విద్యావంతులైన యువకుల్ని బాగా ఆకర్షించగల్గుతున్నాయి.

నెల్లూరులో నాలగేళ్ళ క్రితం ఏర్పడిన 'ప్రొఫిల్మ్' (దీని అసలుపేరు ప్రొగ్రెసివ్ ఫిల్మ్ అసోసియేషన్. మేము సౌలభ్యం కోసం దాన్ని ప్రొఫిల్మ్‌చేస్తే, వారుకూడా ఆ పేరునే స్థిరపరచుకొని ఆ హ్వానాల్లో వేస్తున్నారు) నెలనెలా ఉత్తమ చిత్రాలను ప్రదర్శించడం', అదపాదడపా గోష్టు లేర్పాటు చేయడమేకాక, మొన్న 30 తేదీ రాష్ట్రస్థాయిలో ఫిల్మ్ సొసైటీల సదస్సునుకూడానిర్వహించింది. ప్రముఖ దర్శకుడు, ఫెడరేషనాఫ్‌ఫిల్మ్ సొసైటీస్‌ఉపాధ్యక్షుడు శ్రీ మినయ్‌ఘోష్, ఆ సంస్థలో ముఖ్యులైన శ్రీ ఎస్. వి. వెంకట్రామన్, శ్రీ వి. సుబ్రహ్మణ్యన్, శ్రీ ఎం. ఫిలిప్, శ్రీ బి. ఎస్. కె. దేవరాయలు తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

సాయంత్రం జిల్లా గ్రంథాలయంలో డాక్టర్ సి. పి. కాశి అధ్యక్షతన జరిగిన సభలో 'మాభూమి' నిర్మాత దర్శకులు వగైరాలుకూడా పాల్గొన్నారు.

ఫిల్మ్ సొసైటీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య వినోదపు పన్ను. ఫిల్మ్ సొసైటీలు ప్రదర్శించే చిత్రాలకు వినోదపు పన్ను మినహాయించవలసిందిగా సదస్సు కోరింది. నిజానికిది పెద్ద కోరికేమీకాదు. ఈ పన్ను వేయడంవల్ల కొన్ని ఫిల్మ్ సొసైటీలు మూతపడే పరిస్థితికూడా ఏర్పడింది. మూతపడితే పడనీయండి, మాకేమి- అన్నట్లుంది ప్రభుత్వ వైఖరి. ఏమిచెప్పాలి, ఎట్లాచెప్పాలి?

ప్రొఫిల్మ్ కార్యదర్శులు డాక్టర్ కాశి దాసు పురుషోత్తం, శ్రీ కె. పెంచలయ్య సదస్సును చక్కగా నిర్వహించారు. ప్రొఫిల్మ్ అనతికాలంలోనే రాష్ట్రం మొత్తమ్మీద మంచి ఫిల్మ్ సొసైటీగా గుర్తింపు పొందగల్గినందుకు సంతోషంగా వుంది.

"మాభూమి" గోష్టి

తెలుగు చిత్రసీమలో కొత్త తరం నిర్మించిన కొత్త నిజమైన చరిత్రాత్మకాత్మ కాత్మక చిత్రం 'మాభూమి' మీద 'ప్రొఫిల్మ్' 1 తేదీ ఆంధ్రసభలో గోష్టి ఏర్పాటుచేసింది. దర్శకుడు గౌతమ్‌ఘోష్, నిర్మాత బి. రవీంద్రనాథ్ నటుడు సాయిచంద్ (ప్రసిద్ధ రచయిత స్వర్గీయ గోపీచంద్ కుమారుడు) పాల్గొన్నారు; 'తిల్లర దేవుళ్ళు' హీరో, మన జిల్లాస్టాటిస్టికలాఫీసరు శ్రీ మురళీమోహన్ అధ్యక్షించారు.

శ్రీ శ్రీహరి, శ్రీ ఎన్. వి. కృష్ణయ్య, శ్రీ గోపాలకృష్ణ, శ్రీ కాళిదాసు పురుషోత్తం తదితరులు 'మాభూమి'ని విశితంగా విశ్లేషించారు; మౌలికమైన చర్చ చేశారు అదంతా ఇక్కడ ముద్రిస్తే 'మాభూమి' మీద మళ్ళీ అదొక సమీక్ష అవుతుంది. దర్శకుడు గౌతమ్‌ఘోష్ సదస్యులడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. సినిమాను కొందరు గుత్త పెట్టుబడిదారులు హస్తగతం చేసికొని సగటుమనిషి జీవితానికి దూరంగా తీసుకెళ్ళి, దాన్నొక లాభసాటి వ్యాపారం చేస్తున్నారని; సోషలిస్టు సమాజంలో తప్ప ఉత్తమచిత్రాలు రావడం దుర్లభమని ఆయనన్నారు.

మంచి సినిమాలు ప్రదర్శించడమే కాదు; ఇట్లాంటి గోష్టులుకూడా నిర్వహిస్తేనే ప్రయోజనం. ★

ఒంగోలు

(2వ పేజి కొరవ)

సంబంధం వుందని అనుకొంటుంటారు. అయితే అతనికి బీదప్రజలలో మంచి ఆదరణ వుంది. ఎంతోమంది బీద విద్యార్థులకు సహాయం చేశాడన్న పేరు వుంది. ఈ అభిమానం నాగేశ్వరరావు అంత్యక్రియలలో స్పష్టం గావ్యక్తమైంది. అతని మృతదేహం ఊరేగింపుకు ప్రజలు వేలసంఖ్యలో వచ్చారంటే ఇంకఅతనిప్రభావం-ప్రజలలో ఎట్లావున్నదీ అర్థంచేసుకోవచ్చు.

ఐతే ఇంతకూ నాగేశ్వరరావుపోలీసులతో జరిగిన ఘర్షణలో మృతి చెందాడా, లేక పోలీసు అధీనంలో వుండగా చనిపోయాడా అన్న అనుమానం నివృత్తి కాలేదు. నాగేశ్వరరావు దొంగ అయితేకావచ్చు; రౌడీ దాదుడూ అయివుండవచ్చు, పోలీసులకు సింహస్వప్నంగా వుంటేనూ వుండవచ్చు. కానీ అతనూ మనిషే, అతనూ పౌరుడే. న్యాయస్థానం ముందు నిలబడి తనునుతాను సమర్థించుకునే హక్కు అతనికి వుంది. ఆ హక్కు అతనికి లేకుండా చేయడమే గాక, పోలీసు ఘర్షణలోనే మృతిచెందాడనడం ప్రజల్లో సందేహాలకుదారితీస్తుంది నిజంగా ఘర్షణలో చనిపోయుంటే ఎవరూ ఏమి చేయగల్గిందీ లేదు. అప్పుడైనా ఆ ఘర్షణ ఎందుకుజరిగింది, ఎట్లాచనిపోయాడన్నది విచారణ చెయ్యాలి. ఘర్షణలో కాకుండా పోలీసు కస్టడీలో చనిపోయుంటే దీన్నికూడా పోలీసు అత్యాచారం క్రింద పరిగణించాల్సి వస్తుంది.

హోటళ్ళు- న్యాయమూర్తులు

న్యాయమూర్తులు హోటళ్ళలో బస చేయడం సముచితంకాదని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చెన్నకేశవరెడ్డి అన్నారు. జిల్లాకోర్టు ఆవరణంలో కొత్తగా కట్టిన న్యాయాధికారుల విశ్రాంతి గృహానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. ప్రతి జిల్లాలో ఇటువంటి రెస్టుహౌస్‌లు కడితే న్యాయాధికారులు వాటిలో బసచేయడానికి వీలుంటుందని, హోటళ్ళను ఆశ్రయించాల్సిన బెడద తప్పుతుందని ఆయన అన్నారు.

ఈ సభకు జిల్లాజడ్జి శ్రీ టి. బి. శేషాచార్యులు అధ్యక్షించారు. ★

అత్యాచారాలు

(2వ పేజి కొరవ)

గాంధికి సంస్మరణోత్సవాలక్కరలేదు. అటువంటివాటిని అన్నిటినీ కట్టిపెట్టండి. అట్టడుగునవున్నవారిని అందరిం కలిసి సేవ చేద్దాం పదండి. ఇప్పటివరకు చేసిన నిర్లక్ష్యానికి చెంపలువేసుకుని, ఇక మీదట క్రియాశీలురం అవుదాం పదండి.

సమయం మించిపోతున్నది. కల్లోలాన్ని పెరిగిపోనిస్తావా. లేక సక్రమమైన మార్గాన పేదల బాధానివారణకై మార్గం చూపుతావా? వెంటనే తేల్చుకుని ముందుకు పదండిపోదాం. ★

పంచాంగం

చాతుర్గ్రహకూటం

1980 మార్చి 31 తేదీ నుండి సింహరాశిన కుజ, గురు, శని, రాహు రాహు గ్రహకూటం. ప్రపంచమంతటకూ శ్రేయోదాయకముకాదు. దరలకు ఇదుపుపుండదు. సర్వత్రా సమగ్రత లోపించగలదు.

నిర్దుష్ట వాస్తుముహూర్తం

1980 ఏప్రెల్ 18 తేదీ శుక్రవారం రాత్రి వాలగోజాము 4.00 గం. మొదలు 5.00 గంటలలోగా మీనలగ్నము. గృహారంభ, గృహప్రవేశ, దేవాలయారంభ, దేవతాప్రతిష్ఠ, వాణిజ్య సకల శుభకార్యములకు నిర్దుష్టముహూర్తం. ఆచరించేది.

అశ్వనికార్తె

ఏప్రెల్ 13 తేదీ పగలు 1.47 గంటలకు అశ్వనికార్తె ప్రవేశం. పూర్ణ జలరాశి.

ఏప్రెల్ తిథులు

5 శని పంచమి రా. 2.03 గం. వ.
6 ఆది షష్ఠి రా. 1.41 గం. వ.
7 సోమ సప్తమి రా. 1.18 గం. వ.
8 మంగళ అష్టమి రా. 12.24 గం.వ.
9 బుధ నవమి రా. 11.28 గం. వ.
10 గురు దశమి రా. 9.01 గం. వ.
11 శుక్ర ఏకాదశి రా. 7.04 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి. ★

ఒంగోలు సబ్‌జడ్జివారి కోర్టులో
యస్. సి. నెం. 803/70
ఇ. పి. నెం. 66/76

వెంగంశెట్టి వెంకటసుబ్బయ్య —వాది.
షేక్ శిలారుసాహెబు —ప్రతివాది.

వేలం ప్రకటన

పై నెంబరు ఇ. పి. షెడ్యూలుదాఖలా జె. డి. ఆర్. తాలూకు అప్పు కొరకు వేలం కావలసిన స్థిరాస్తి వివరము.

వర్సగాపుపేట డి. రి. అద్దంకి స. రి. యిలాకా అద్దంకి గ్రామంలోని జె డి.ఆర్. తాలూకు ఆస్తి వివరము ఎస్. నెం 260. యె 24.20 టులో యె 2.00 ట్లకు హద్దులు:- [తూ] షేక్ కమాల్, [ద] షేక్ చేనుబీరు- [ప] కలవకూరుపోవు దొంక, [ఉ] షేక్ కమాల్ S/o మస్తాన్ సాహెబ్.

విస్తీర్ణము: యె 2.00 ట్లు.
డి.హెచ్.ఆర్. కిమ్మతు రు 3000 లు.
అమీనా కిమ్మతు రు 4000 లు
వేలం వాయిదా: తే 21-4-80 ది
F. Hi.: 28-4-80

—కె. ఎస్. ప్రసాదరావు
అడ్వకేటు.

జమీన్‌రైతు చందా

సంవత్సర చందా	రు 25-00
6 మాసములకు	రు 13-00
విడిప్రతి	రు 00-50

మామిడికాపు

[4వ పేజీ తరువాయి]

పిందెలు ఎక్కువగా రాలిపోవడానికి ఒక కారణం పోషక పదార్థాల లోపం అన్న మాట. ఈ స్థితిలో నేలలో ఎరువులను వేయాలంటే నేలను కదిలించాలి. అంటే (వేళ్ళు కదపబడి ఇంకా ఎక్కువమొత్తంలో పూత, పిందె రాలిపోయే అవకాశంవుంది. కాబట్టి ఈ పరిస్థితుల్లో మనకు ఆకుల మీద పోషక పదార్థాలు చల్లడం చాలా అనువుగా వుంటుంది తద్వారా ఆకుల లోని పోషక పదార్థాల స్థాయిని మనకు కావలసిన వరకు సులభంగా, త్వరితగతిన పెంచవచ్చు.

వివిధ శాస్త్రవేత్తలు 1 నుంచి 10 శాతం యూరియా వరకు చల్లవచ్చని చెప్పినా ఎటువంటి ఇబ్బంది లేకుండా 2 నుంచి 4 శాతం యూరియా ద్రవాన్ని స్ప్రే చేయవచ్చు. (20 లీటర్ల 2% యూరియా ద్రవం, అంటే 20 లీటర్ల నీటిలో 400 గ్రాముల యూరియాని కరుగనివ్వాలి). స్ప్రే మామూలుగా ఉదయంగాని లేక సాయంకాలంగాని చేయటం మంచిది.

ఏయే సమయాల్లో యూరియా ద్రవాన్ని ఆకులమీద చల్లాలి?

మామిడి పిందె వేసింది మొదలు, కాయలు ముదిరేవరకు, ఆకులలోని నత్రజని స్థాయి పడిపోవడాన్ని నిరూపించడం జరిగినందువల్ల, ఈ సమయంలో స్ప్రే చేయడం లాభదాయకంగా వుంటుంది. చెట్లకంటే ఎక్కువ దిగుబడి నిచ్చాయి.

పరిశోధనలు కొనసాగుతున్న, ఎక్కువ భాస్వరంకలిగిన ఆర్థో ఫాస్ఫారిక్ ఆసిడ్ (88% హెచ్ 3, పి.ఓ. 4) 1.5 శాతం మరియు యూరియా 2 శాతం ద్రవాల్ని కలిపి లేకవిడివిడిగా సెప్టెంబరు, నవంబరు, మార్చినెలల్లో చల్లిన ప్రయోగ ఫలితాలు జూన్ నెలలో కోత పూర్తయిన తర్వాత తెలియగలవు.

లాభాలు

నేలలోవేసేదానికంటే ఆకులపైచల్లడం మూలాన తక్కువ మొత్తంలో యూరియా అవసరం అవుతుంది. ఇతర క్రిమిసంహారిణి మందులలోకలిపి చల్లడంద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చు అవసరమయిన సమయంలో నిర్ణయించబడిన స్థితికి ఆకులలోని పోషకపదార్థాల స్థితి త్వరితంగా పెంచవచ్చు. ఎరువు నేలలోవేయాలంటే నేలను కదపాలి, తరువాత పుష్కలంగా నీరు పెట్టాలి. ఆకులమీద చల్లడంద్వారా ఈ పరిస్థితులను అధిగమించవచ్చు.

అన్నిటిసీమించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడిని పొందవచ్చును.

ఉపసంహారం

తన జీవితకాలం అంతా మామిడి సక్రమంగాని కాపుపై పరిశోధనలుచేసి విసిగిపోయిన ఒక ప్రముఖ ఫలశాస్త్రవేత్త (Pomologist) "ప్రతిసంవత్సరంకొద్దికాయలు కాసినా, రెండుసంవత్సరాలకొకసారి ఎక్కువకాయలు కాసినా ఒకటే గదా! మన యిష్టప్రకారం మామిడి కాయనప్పుడు అది కాసినపుడే మనం కాయలు కోసుకుందాం" అన్నారట.

మామిడి ఆకులలోని నత్రజని శాతం

	ఫిబ్రవరి		ఏప్రెలు		జూన్	
	స్ప్రేకి ముందు	స్ప్రేకి తర్వాత	స్ప్రేకి ముందు	స్ప్రేకి తర్వాత	స్ప్రేకి ముందు	స్ప్రేకి తర్వాత
క్రిందటిసంవత్సరం పూత పూసిన కాండము మీద ఆకులు	1 17	1.62	1.48	1.65	1.02	1.45
పూత పూయని కాండము మీద ఆకులు	1.13	1.85	1 27	1.51	1.11	1.65

2 శాతం యూరియా చల్లడంద్వారా మామిడి ఆకులలోని నత్రజనిస్థాయి ఎలా పెరిగిందో పైపట్టికవల్ల తెలుస్తుంది. అలా చల్లడంవల్ల ఆసంవత్సరమేగాక, తర్వాత సంవత్సరంలోగూడా, యూరియా చల్లని ★

గ్రంథ సమీక్ష

(4వ పేజీ తరువాయి)

ఎవరో కొందరు ప్రసిద్ధకవులను దృష్టిలో పెట్టుకొని, వారిని అనుకరించడం; పదబంధాలను పేరికూర్చిపెట్టుకోవటంతటా వాటిని గుప్పించడం-ఇదే కవిత్వమనుకొంటే మనం చేయగలిగేదేమీలేదు

సందర్భశుద్ధిలేకుండ, తనకు తెలిసిన దంతా కక్కి వేయాలనుకోవడం ఒకరకమైన చాపల్యం. ఇది పండితుడికైనా తగని పని! ఇక సంయమనశీలి, శిల్పికావలసిన కవిమాట వేరేచెప్పాలా?

ఆదికవి వాల్మీకి మొదలుకొని, సామ్యవాద సిద్ధాంతకర్త కారల్ మార్క్స్ వరకు ఎందరెందరో మహాత్ములీనదిలో మునిగినారు. ఈ బలవన్మరణాన్నం వాళ్ళకందరికి ఎంతెంత షడ్యాన్ని నంచిపెట్టిందోకాని, కావ్యోత్కర్షకుమాత్రం మాత్రం హేతువుకావటంలేదు.

"బండలకుతలబాది, బద్దలై అలలలో-
భగ్నప్రేమికగుండె ముక్కలౌ భాసించు"

రమణీయభావం.

"విరిగి దభాల్మని పడెరిఅలలో
పగిలిపోవు ఎదల చివరిపిలుపులు"

అనేచోట పునరుక్తమవుతూంది.

"గిస్మధాను కిరణ తూలికా విలక్షిత
దగద్దగిత చిత్రవర్ణయవనిక"

మంచి మాటబొమ్మ

మొత్తంమీద ఈకావ్యం అలంకారప్రియులను అలరిస్తుందనడంలో సందేహం లేదు "కార్తిక క్రతువునకు ఆద్యర్ఘ్య విగా...." అదికవి చెప్పినమాట ఈకావ్యానికి అన్వర్థమవుతుంది.

—పాకాల వెంకటకృష్ణయ్య

★

సినిమా

(8వ పేజీ తరువాయి)

సగటు తెలుగు ప్రేక్షకుడిమీద సినిమా పరిశ్రమకొక అపోహవుంది. ఆతరువ వకపోతే పసరుకులవ్వ, మరేవీనవ్వరని మన నిర్మాతలకొక గట్టినమ్మకం. నాసిరకం శృంగారం, సిగ్గుమాలిన ద్వంద్వార్థాలు, అర్థంపర్థంలేనిపన్నివేశాలు, చేతకాని ముష్టియుద్ధాలు, ఆడవాళ్ళేగాదు మగవాళ్ళపైతం సిగ్గుపడే మానభంగ దృశ్యాలు, బండబూతులతో నిండినపాటలు- ఇవన్నీ లేకపోతే తెలుగు ప్రేక్షకుడు సినిమా చూడడని ఒక అపప్రధవుంది. బయమూలిని తొడల రామారావు నడ్డి విరుపులు, నాగేశ్వరరావు మునిరిగంతులు, కృష్ణ చేతకాని ఫైటింగులు. వేటూరువారి బూతుపాటలు కేవలం 'పురజనుల కోరిక' మీదనే తెలుగుసినిమాల్లో కనబడుతున్నాయని సినిమావాళ్ళంటుంటారు. కానీ అవేమీలేని సినిమాను ఆదరించే సంస్కారం తెలుగు ప్రేక్షకుడిలో యింకా సజీవంగానేవుందని నిరూపించింది 'శంకరాభరణం'. ఇది తెలుగు సినిమా నిర్మాతల కళ్ళు తెరిపించే చిత్రం. ఐనా తెరవమంటారా- అది వాళ్ళ ఖర్మ!

ప్రేక్షకుడు ఏదో కొత్తదనాన్ని - లేదా కొత్త ఫార్ములాను - కోరుతున్నాడని 'శంకరాభరణం' నిరూపిస్తుంది, ఆ ఫార్ములాయే చిత్ర విజయానికి కారణమైంది.

ఈ సూత్రానికే మన పుణతనహించిన ప్రయత్నం మరిపిపోయి వినోదపువన్ను మినహాయిస్తానంటే మనకేమీ అభ్యంతరం వుండవక్కర్లేదు కానీ. మన ప్రభువుల 'కళాపృష్టి'ని మాత్రం దీన్నిబట్టి తెలుసుకోవచ్చు.

ఉక్కు

తెలంగాణా ప్రాంతంలోని జమీందారుల అత్యాచారాలు, ప్రజల తిరుగుబాట్లను చిత్రీకరిస్తూ- అంత్యోదయా ఆర్ట్సు ప్రొడక్షన్స్ వారు నిర్మిస్తున్నచిత్రానికి 'ఉక్కు' అని పేరుపెట్టారు. చిత్రం అంతా తెలంగాణా మాండలికంలోనే వుంటుంది. సాధ్యమైనంతవరకు ఈ చిత్రాన్ని ఈ నెలలోనే విడుదల చేస్తారట.

చుట్టాలున్నారు జాగ్రత్త

నటుడుగా, నిర్మాతగా సినీ రంగంలో ద్విపాత్రాభినయం చేస్తున్న శ్రీ ఎం. బాలయ్య ఇప్పుడొక కొత్తచిత్రం ప్రారంభించారు. 'చుట్టాలున్నారు జాగ్రత్త' అన్న ఈ చిత్రంలో కృష్ణ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. శ్రీదేవి, కవిత, నూతన ప్రసాద్, రావుగోపాలరావు తదితరులు నటిస్తున్నారు.

పరభాషల్లో మాభూమి

గౌతమఘోష్ నిర్మించిన 'మాభూమి'కి మంచిరోజులు వస్తున్నాయి. ఈ చిత్రాన్ని కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో విడుదల చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకోసం మలయాళం, బెంగాలీ భాషలలోకి చిత్రాన్ని డబ్ చేస్తారట. ఒక మంచి చిత్రం ముందుగా తెలుగులో నిర్మితమై, తర్వాత ఇతర రాష్ట్రాలలో విడుదలకావడం సంతోషదాయకమే గదా! ★

ఇప్పుడు నేషనల్ సేవింగ్స్ పథకంలో ఎక్కువ వడ్డీ యిస్తున్నారు
1979 అక్టోబరు 1 నుండి ప్రారంభించిన ఖాతాలకు

ఖాతా/ సెక్యూరిటీ 1	కొత్త వడ్డీరేటు 2	పథకం పూర్తయ్యే నాటి విలువ 3	ఇతరములు 4
1. పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంక్ ఖాతా	5.5%	—	ఒకవ్యక్తి/సంయుక్త/సింగిల్/సంచయిక ప్రావిడెంట్ లేదా సూపర్ అన్యుయేషన్ లేదా గ్రాట్యుటీ ఫండ్ ఖాతా
	5%	—	పబ్లిక్ ఖాతా
	3%	—	సెక్యూరిటీ డిపాజిట్, ఇతరఖాతాలు
2. పోస్టాఫీసు టైమ్ డిపాజిట్ ఖాతా	8%	—	1 సం. ఖాతా — అరసంవత్సరమునకు వడ్డీ లెక్కించి సంవత్సరమునకు ఒకసారి వడ్డీ యిస్తారు
	8.5%	—	2 సం. ఖాతా
	9%	—	3 సం. ఖాతా
	10.5%	—	5 సం. ఖాతా
3. 5 సం. పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ ఖాతా	10.5% (చక్రవడ్డీ)	10 రు. నెలసరి ఖాతాకు రూ. 778-10	ఇతర గుణకాలలోని ఖాతాలకు అనుగుణంగా మొత్తాలు యిస్తారు.
4. 10 సం. క్యుము లేటివ్ టైమ్ డిపాజిట్ ఖాతా	8.75% (చక్రవడ్డీ)	10 రు. నెలసరి ఖాతాకు రు. 1,693-20	పైవిధంగా ఆదాయంపన్ను చట్టం 1961 సెక్షను '80సి' ప్రకారము డిపాజిట్లమీద మినహాయింపు వుంటుంది.
5. 7 సం. జాతీయ సేవింగ్స్ సర్టిఫికెట్లు 2-వ ఇష్యూ	8.5% (చక్రవడ్డీ)	రు. 100 లు రు. 155-50 లు అవుతుంది.	మూడుసంవత్సరములతరువాత నగదు చేసుకోవచ్చు
6. 7 సం. జాతీయ సేవింగ్స్ సర్టిఫికెట్లు 5-వ ఇష్యూ	10.75% (చక్రవడ్డీ)	రు. 100 లు రు. 204-50 లు అవుతుంది.	
7. 5 సం. జాతీయ అభివృద్ధి బాండ్లు	10.5% (6 నెలలకొకసారి అసలులోకలిపి చక్రవడ్డీ యిస్తారు)	రు. 100 లు రు. 167 లు అవుతుంది	

వడ్డీమీద ఆదాయపుపన్నువుండదు. ఇతర సెక్యూరిటీలమీద సంవత్సరానికి రూ. 3,000 వడ్డీవరకు ఆదాయంపన్నులేదు.

నేషనల్ సేవింగ్స్ ఇతర సేవింగ్స్కన్న సదా మేటి. ఇదివరకెన్నడూ లేనంత ఆకర్షణీయం.

దగ్గరలోనున్న తపాలా కార్యాలయంలో లేదా మీ ప్రాంతీయ డైరెక్టరు (నేషనల్ సేవింగ్స్) లేదా నేషనల్ సేవింగ్స్ ఆర్గనైజేషన్,
పోస్టుబాక్స్ నం. 96, నాగపూర్-440001
నుంచి ఇతర వివరాలు పొందండి.

davp. 79/465.

Zarina Fancies
జరీనా ఫ్యాన్సీస్

18, జలగం వెంగళరావు బిల్డింగ్స్ - ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఫోన్: 1896 పి. పి.

తమకు కావలసిన సూట్కేసులు, ప్రెజెంటేషన్ ఆర్టికల్స్, అన్ని కాస్మెటిక్స్, బ్యాంగిల్స్, వ్యానిటీ బ్యాగ్స్, ప్లాస్టిక్ వైరు బ్యాగులు, టేబిల్ క్లాత్ తదితర ప్లాస్టిక్ వస్తువులు అన్నిరకముల ఫ్యాన్సీ సామానులు మావద్ద సరసమైన ధరలకు లభించును.

అన్నపూర్ణా గోల్డ్ కవరింగ్ ఆభరణములు అన్నివయసులవారికి లభించును.

ఒకసారి మా షాపుకు విచ్చేసి కావలసిన అన్నిరకములు ఎన్నిక చేసుకోవచ్చును.

నిరంతరం మీ సేవను కాంక్షించుచున్నాము.

జిల్లావార్తలు (5వ పేజి కొరవ)

విధంగా వుంటున్నాయంటే విచారించే వారుయిం లేనందువల్లనే నమ్మకోవాలి. డాక్టర్లకు కొరతలేదు; కొన్నివేలమంది నిరుద్యోగులుగా విరాళానికప్రైన వరిస్థితుల్లో వున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్ని గ్రామాల్లో కాపురం లేని డాక్టర్లను ఉద్యోగంనుండి తొలగించవచ్చు. అట్లనే తురుమెల్ల డాక్టర్లవంటి నిర్భాధ్యులమీద చర్యతీసుకోవచ్చు. ఆ వని చేయగలిగితే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు బాగుపడతాయి; డాక్టర్ నిరుద్యోగ సమస్య తీరిపోతుంది. ప్రభుత్వం ఈవని చేయగలదుగుతుందా?

ఆల్లిమడుగు హరిజనులగోడు

కావలితాలూకాఆల్లిమడుగు హరిజనులు మంచినీళ్ళకు పడ్తున్న బాధలు వింటుంటే అయ్యోపావం అనిపిస్తుంది. హరిజన వాడకు దగ్గర్లో ఎక్కడా బావులులేవట; దూరానవున్న వెంగళరాయగుంటకు వెళ్ళి నీళ్ళు తెచ్చుకుంటారట. ఆ గుంటలో నీళ్ళు మురికిఅయి, నానాచండాలంగా తయారు కావడంతో రోగాలు రొష్టులకు గురికావల్సి వస్తుందట. ఎండాకాలంలో ఆ చెరువు కూడా ఎండిపోతుందట; అప్పుడు బాపు మైలదూరంలో తెల్ల గుంట గ్రామానికివెళ్ళి మంచినీళ్ళు తెచ్చుకోవాలట.

ఎండాకాలంలో మంచినీళ్ళ యిబ్బంది అట్లావుంచే, వానాకాలంలో మరొక చెరువు. హరిజనవాడలో బాపు యాభై గడపలున్నాయి ఇళ్ళన్నీ పల్లపు ప్రాంతంలో వున్నాయి. మంచి వర్షం పడిస్తే ఇళ్ళన్నీ నీళ్ళలో తెప్పలమాదిరి తేలియాడ్తాయట.

ఇట్లా పాపం ఆ పేద హరిజనులు ఎండకు వానకు నానా బాధలు పాలవుతున్నారు. హరిజనులకోసం అనేకానేక పథకాలు అమలుపరుస్తున్న ప్రభుత్వానికి ఎందుగ్గల్లనో ఈ ఆల్లిమడుగు దృష్టిలో పడలేదు.

పాఠశాల, కమ్యూనిటీహాలు వగైరా సౌకర్యాలుకూడా ఆ హరిజనులు కోరుతున్నారు. ముందు మంచినీళ్ళ బావులు తీయండి; తర్వాత మిగతా కోర్కెలు.

లేబూరు రైతుల లబోదిబో:

లేబూరులో చెరువులో రెండవ కాల్వ త్రవ్వకం ప్రారంభించారట. కానీ అదను సమీపిస్తున్నా త్రవ్వకంపని జరగడం లేదంటూ గ్రామస్థులు లబోదిబో మంటున్నారు.

మాగాణికి ఎగువనున్న చెరువుభూమి వంటర్ని పేదసాదలకు పెట్టసాగుకిచ్చారట. అందువల్ల మాగాణిసాగుకు చెరువు మధ్యలో మొదట్నుకాల్వ త్రవ్వారు. పైన వానకురిస్తే పండగ, లేకపోతే ఎండగ అయింది రైతు పరిస్థితి. అకాల్వ నీటిని కూడా సక్రమంగా రానివ్వక, మధ్యలోనే కొందరు మళ్ళించి తమ పొలాలకు పెట్టుకోవడంతో క్రిందిరైతులంది ఆరోగతి అవుతూందట.

పరకు ఎమ్మెల్సీ శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి, కొందరు గ్రామపెద్దలకృషితో చెరువుమధ్యలో రెండవకాల్వ త్రవ్వకం పూర్తిచేయించారట. ఐతే త్రవ్వకం పని సక్రమంగా జరగడంలేదని; కొలతర్లు పడేలాగ కొత్తకాల్వద్వారా నీరు వచ్చేట్లు చేయకపోతే గ్రామంలో చిన్న పెద్ద రైతుల మధ్య ఘర్షణ తప్పదని రైతులు వాపోతున్నారు.

గోటితో పోయేది గొడ్డలిదాకా రానివ్వకండి పి.రవీంద్రబాబు గారు గ్రామ శ్రేయస్సును దృష్టితో పెట్టుకొని అయినా కాల్వ త్రవ్వకం త్వరగా పూర్తి చేయిస్తారని ఆశిస్తున్నాము.

గూడూరుఘర్షణ : సవరణ

గూడూరు టౌన్‌పోలీసు స్టేషన్‌లో 25 వ తేదీ ఎస్.ఐ.కి ఇద్దరు కానిస్టేబుళ్ళకు జరిగిన ఘర్షణకు సంబంధించి ముగ్గుర్ని సస్పెండ్‌చేసినట్లు గతవారం వ్రాశాము. అది సరికాదు; సస్పెండ్ చేసింది యిద్దరు కానిస్టేబుళ్ళనుమాత్రమే; ఎస్.ఐ నికాదు.

★

జిల్లాలో రెవిన్యూమంత్రి (5వ పేజి కొరవ)

రావడంలేదని విరాళ వ్యక్తంచేస్తే, మంత్రి శ్రీ జనార్దనరెడ్డి విద్యావిధానంలో పేర్ల మార్పిడీ గారడి జరుగుతూంటేగానీ మౌలికమైన మార్పులు రావడం లేదని, అందుకు ఉపాధ్యాయులు, మేధావులు కృషిచేయాలని అశించారు.

జనార్దనరెడ్డి రెండవరోజు(1వ తేదీ) పర్యటన గూడూరుతాలూకాకుచెందిన గూడలితో ప్రారంభమైంది. అక్కడ లక్ష 85 వేల రూపాయల ఖర్చుతో కట్టిన సంరక్షిత నీటి పథకానికి మంత్రి రిబ్బను కత్తిరించారు. ఈ సభను ఎమ్మెల్యే శ్రీ వట్రా ప్రకాశరావు అధ్యక్షించారు.

రాష్ట్రంలో ఇటువంటి మంచినీటి పథకాలకు 11 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నారని మంత్రి చెప్పారు, గూడలి యూత్ క్లబ్ భవన నిర్మాణానికి కోట గ్రామస్థుడు శ్రీ కొడవలూరు రాధాకృష్ణారెడ్డి ఐదు వేలు విరాళం ఇస్తానన్నారని చెప్తే నిర్మాణంలో తన సహకారం వుంటుందని జనార్దనరెడ్డి మాట ఇచ్చారు. చెంబోరు, గూడలి గ్రామాలకు చెందిన 108 మందికి ఆయన ఇండ్ల స్థలాల పట్టాలు పంచిపెట్టారు.

తర్వాత రెడ్డిపల్లె హరిజనవాడలో ప్రాథమికపాఠశాల భవనాలకి శంకుస్థాపన; సభను జి. కాం. అధ్యక్షుడు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షించారు.

ఈ సభలో శ్రీ జనార్దనరెడ్డి గ్రామాధికారులను తీవ్రంగా హెచ్చరించాడు. గ్రామంలో హరిజనగిరిజనాది పేదలకు ప్రభుత్వం అమలుజరుపుతున్న పథకాలకు గ్రామాధికారులు అడ్డుకగితే వారిమీద కఠినచర్య తీసుకుంటామన్నారు. మారుతున్న కాలంతోపాటు గ్రామాధికారులు కూడా మారాలని; ప్రభుత్వ విధానాలను అర్థంచేసుకొని అమలుచెయ్యడంలో సహకరించాలని అన్నారు. నిజానికి మారుతున్న కాలాన్ని గ్రామాధికారులు గుర్తించలేకున్నారు. ఈ హెచ్చరికను వాళ్ళు అర్థం చేసుకొని అచరిస్తే గ్రామాలుబాగుపడ్తాయి.

అదికాగానే బూదనంలో అప్పర్ ప్రైమరీ స్కూలుకు రిబ్బను కత్తిరింపు. పట్టణాలలోనేకాకుండా, పల్లెపట్టున బలహీన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని జనార్దనరెడ్డిగారన్నారు.

తర్వాత గూడూరు, లక్షరూపాయల ఖర్చుతో కట్టిన సాంఘికసంక్షేమ బాలుర హాస్టలుకు ప్రారంభోత్సవం. సభను ఎమ్మెల్యే శ్రీ వట్రా ప్రకాశరావు అధ్యక్షించారు.

గూడూరులోనే గూడూరు తాలూకా ఎన్టీవోల విశ్రాంతి భవనానికి ప్రవేశోత్సవం పథకు జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. వి. ప్రసాద్ అధ్యక్షించారు.

భవనం ఐదు వక్షిత్రాల పరిధిలో హోటల్ మాదిరి వుందని, దీన్ని ఇంకా అభివృద్ధి పరచుకోవాలని, వెలాఖరులోగా ప్రభుత్వం భవనానికి లక్ష రూపాయలు ఇస్తుందని, ఇవ్వలేకపోతే వ్యక్తి అయినా తాను స్వయంగా ఇస్తానని జనార్దనరెడ్డి చెప్పారు.

రాష్ట్రీ ఎన్టీవోలసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామమూర్తి గూడూరు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఐ. ఆదిశేషయ్య, కార్యదర్శి శ్రీ షేక్ మహబూబ్ బాషా మాట్లాడారు. తొలుత సంఘం అధ్యక్షుడు శ్రీ ఆ. ఉమామహేశ్వరరావు స్వాగతం చెప్పారు, గూడూరు తాలూకా పర్యటనలో ఇది ఆఖరి కార్యక్రమం,

2 వ తేదీ ఆత్మకూరు తాలూకా, ఈ పథ లవన్నింటినీ ఎమ్మెల్యే డాక్టర్ సుందర రామిరెడ్డి అధ్యక్షించారు.

మొదట వాలిపోలో పాఠశాల భవనం ఆదనపు గదులకు మంత్రి రిబ్బను కత్తిరించారు. ఇకముందు తన పర్యటనలన్నింటిసీమరుమూంగ్రామాలలో ఏర్పాటు చేయమని కలెక్టర్లను ఆదేశించానని, ఆ వర్యటనల్లో ప్రజల సమస్యలను అక్కడి కక్కడేపరిష్కరించడానికిజిల్లాఅధికారులు తన వెంటవుండాలని కోరానని జనార్దన రెడ్డిగారన్నారు.

తర్వాత ఆత్మకూరులో ఇందిరా మహిళామండలి భవనానికి ప్రారంభోత్సవం ఆత్మకూరులు. ఒక సంరక్షిత మంచినీటి పథకం పూర్తిచేసి మంత్రి మాట ఇచ్చారు.

ఎమ్మెల్యే సుందరరామిరెడ్డి దిగ్విజయంగా అడిగారు. చూస్తాం అన్నాడు జనార్దనరెడ్డి. ఎమ్మెల్యేలు వి. వి. శేషారెడ్డి, వట్రా ప్రకాశరావు జి. కాం. అధ్యక్షుడు వేమారెడ్డి, రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీ ఎం. వెంచలయ్య తదితరులు మాట్లాడారు.

తర్వాత దేవూరులో పాఠశాల భవనానికి రిబ్బను కత్తిరించి రేవూరుకువచ్చారు. నెల్లూరు జిల్లాలో వనికి ఆహార పథకం క్రింద 250 స్కూలు భవనాలు కడ్తున్నారని రెవిన్యూమంత్రి చెప్పారు. ఎమ్మెల్యే సుందరరామిరెడ్డి ఇండ్ల స్థలాలను బాగు చేసుకోవడానికి విడులు కావాలన్నారు.


ఆది కాగానే ముత్తుకూరులో జిల్లాపరిషత్ బాలుర ఆత్మకూరు తాలూకాలో కోర్సు పేరు దానికి విడుదలిగారు - సుందరరామిరెడ్డి.

ఆఖరి కార్యక్రమం-ఆనంతసాగరం : సంరక్షిత మంచినీటి పథకానికి జనార్దనరెడ్డి శంకుస్థాపనచేశారు. దీనికి ఐదులక్షలు ఖర్చవుతుందట: సోమశిల ప్రాజెక్టువల్ల నిరాశ్రయులైన కుటుంబాలలోని ఏర్లకు ప్రాజెక్టులోని ఉద్యోగాలలో ప్రాధాన్యం ఇస్తారని మంత్రిహామీఇచ్చారు. ఎమ్మెల్యే సుందరరామిరెడ్డి ఆనంత సాగరంలో ఇంజనీరింగ్ కాలేజి పెట్టాలన్నారు,

దీనితో 2 వ తేదీ పర్యటన సమాప్తమైంది. 3వ తేదీ వాకాడులోనే మకాం. 4, 5 తేదులలో నెల్లూరు, కోవూరు. ఆ వివరాలు మరువారం. ★

జమీన్‌రైతు చందా

సంవత్సర చందా	రు 25-00
6 మాసములకు	రు 13-00
విడిప్రతి	రు 0-50



టెలిరాడ్ సింఫనీ టీలక్స్

అపేక్షాతీతమైన మీ మెప్పులు గన్న టివి

లేనేలేదు. దివేలి వాస్తవ్యులు శ్రీ నరసింహన్ గారూ అదే అంటారు. ఎదకొండ వరకొండు ఎలిమెంట్ అందినాలతో వీరి టెలిరాడ్ అమోఘంగా పనిచేస్తుందంటున్నారు.వివిధ ప్రదేశాలనుంచి అనేక ఉదాహరణలు చెప్పవచ్చు. ఈ దిగ్విజయానికి ముఖ్యకారణము టెలిరాడ్‌లో ప్రతి విడిభాగంలో ప్రతి చిందించే విశిష్టతయే. మంచి అనుభవము సేవాపరిత వల్లనే ఇది సాధ్యము విస్తృతంగా ఆవరించి కొని మాడిలర్లు ఉన్నారు. ఎన్నటికప్పుడే ఎక్కడికక్కడే మా టెలిరాడ్ లోటు పాట్లను సరిచేస్తారు.

బొను మరి. ఈనాడు దృఢనిశ్చయంగా గర్వాతిశయంగా ప్రకటించుకోగలుగుతున్నారు సర్వ ఆకృతంగా పరిసర సీమా ప్రదేశాలను వేరుకోగలిగింది. క్రింది మారుమూల ప్రదేశాలను టెలిరాడ్ వేరుకోగలదు. ఉదాహరణకు తిరుపతి వాస్తవ్యులు శ్రీ దశరథరామిరెడ్డి గారిని అడగండి. కేవలం ఐదు ఎలిమెంటు అండినాలతో టెలిరాడ్ అయనకు ఎంతో వేడుకను ఎంతో ఆనందాన్ని కలిగిస్తూందంటున్నారు. బూనర్ అవనరం

రవలూరు
మాయూరము
తంజావూరు
తిరువన్నామలై
కాంచీపురము
విత్తూరు
నెల్లూరు
వేంకటగిరి
గూడూరు
విరంబరము
కుంభకోణము
ధర్మవరి
పూండి
పుత్తూరు
కాళహస్తి
వెల్లూరు
తిరువరి

అసోసియేటెడ్ మార్కెటింగ్ ఏజెన్సీస్

93, అడ్డా గాల్రై, మద్రాసు 600 002
ఫోను: 88794/88795 గ్రాములు: VIJELEC

TELERAD First for picture clarity and sound quality.

— డీలర్లు —

M/s విజయలక్ష్మి రేడియో ఎలక్ట్రికల్స్
నెం: 18, జె. వి. బిల్డింగ్స్, బ్రాంకురోడ్డు - నెల్లూరు.

శ్రీ పి. శ్రీనివాసరావు
బజారు పేట - నాయుడుపేట.

M/s చాంద్ రేడియో కం.,
9-1-17B, టి. కె. స్ట్రీట్ తిరుపతి - 517501.

M/s భాస్కర్ ఎలక్ట్రికల్స్
12-6-187 బజారు పేట, చిత్తూరు.

M/s శ్రీ వెంకటేశ్వర వీజన్స్
నగరిపేట, కాళహస్తి.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (AP)